జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 182 విశాఖపట్నం | శుక్రవారం 03 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## విశాఖపట్నం వేదికగా గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌కు..

# ఘనంగా ఏర్పాట్లు

### విశాఖకు చేరుకున్న జగన్

### 46 దేశాల ప్రతినిధుల రాక



విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నం వేదికగా నిర్వహించబోయే గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ద్వారా రూ. 2లక్షల కోట్ల పెట్టుబడుల ను ఆకర్షించి, తద్వారా యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ఏపీ ప్రభుత్వం తరపున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ శుక్రవారం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సదస్సుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చివరి దశకు వచ్చాయి. మరికొద్ది సేపట్లో సదస్సు ప్రాంగణం అంతా సెక్యూరిటీ లైజన్ లోకి వెళ్లిపోతుంది. ఇప్పటికే Advantage. ap.inలో 14వేల రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. నేడు వచ్చే డెలిగేట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఒకరోజు ముందుగానే రిజిస్ట్రేషన్లు మొదలు పెట్టడం జరిగిందని మంత్రి అన్నారు.సీఎం జగన్ గురువారం సాయంత్రం విశాఖకు చేరుకున్నారు. శుక్రవారం10.15 గంటలకు సీఎం జగన్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సదస్సును లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. వివిధ దేశాలకు చెందిన అంబాసిడర్స్, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు రానున్నారు. రాబోయే ప్రముఖుల అందరి సమక్షంలో ఇనాగురల్ సెషన్ రేపు 2 గంటల ఉంటుంది. అదేవిధంగా నేడు కొన్ని ఎంవోయూలు చేయడానికి నిర్ణయించుకున్నాం. ఇక్కడ ఏర్పాటు చేసిన 150 పైచిలుకు స్టాల్స్ కు సంబంధించిన ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తోపాటుగా, సీఎం జగన్ ప్రారంభిస్తారు. **(మిగతా 2లో..)**

# ప్రపంచ స్థాయి సంస్థలు విఫలం: మోడీ



న్యూఢిల్లీ : ప్రపంచ స్థాయి సంస్థలు విఫలమయ్యాయని, బహుపాక్షికత సంక్షోభంలో ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గురువారం జి20 విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని అత్యంత తీవ్రవైన సవాళ్లను ఎదుర్కోవడంలో బహుపాక్షికత విఫలమైందని పేర్కొన్నారు. బహుపాక్షికత నేడు సంక్షోభంలో ఉందన్న అంశాన్ని అన్ని దేశాలు గుర్తించాలని, గతకొన్ని సంవత్సరాల అనుభవం, ఆర్థిక సంక్షోభం, పర్యావరణ మార్పులు, మహమ్మారి, ఉగ్రవాదం, యుద్ధాలు వంటి పరిస్థితులతో ప్రపంచ స్థాయి సంస్థల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. అందుకే జి20 అధ్యక్ష బాధ్యతలతో భారత్ దక్షిణాది దేశాల తరపున గళం వినిపించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. విభజన సమస్యలపై ఉమ్మడి ప్రకటనను తీసుకురావాలని ప్రధాని ప్రపంచ నేతలను కోరారు. మనల్ని వీడదీసే వాటిపైనే కాకుండా ఏకం చేసేవాటిపైనా మనం దృష్టి పెట్టాలని హితవు పలికారు. వృద్ధి, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ఆహార, ఇంధన ఆహార భద్రత సవాళ్లను తగ్గించడానికి ప్రపంచం జి20 వైపు చూస్తోందన్నారు. జి20 సభ్యదేశాలతో పాటు బంగ్లాదేశ్, ఈజిప్ట్, మారిషస్, నెదర్లాండ్స్, నైజీరియా, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యుఎఇ తొమ్మిది అతిథి దేశాల విదేశాంగ మంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు.


# ఏపీకి చుక్కెదురు..

### 28నే అమరావతిపై విచారణ



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల అంశంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. విచారణ త్వరగా పూర్తిచేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు మరోసారి చేసిన విజ్ఞప్తిని.. జస్టిస్ కేఎం జోసెఫ్ ధర్మాసనం తోసిపుచ్చింది. ఇది వరకు పేర్కొన్నట్లుగా మార్చి 28నే విచారణ చేపడతామని తేల్చిచెప్పింది. 28వ తేదీ ఒక్కటే సరిపోదని.. మార్చి 29, 30న కూడా విచారించాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు కోరారు. మార్చి 29, 30 తేదీలు బుధ, గురువారాలని.. నోటీసులు ఇచ్చిన కేసులను ఆ తేదీల్లో విచారణ జరపరాదని ధర్మాసనం తెలిపింది. దీనిపై సీజేఐ సర్క్యులర్ ఉందని గుర్తుచేసింది. ఆ రెండు రోజుల్లో విచారణ తన చేతుల్లో లేదని.. ఆ విషయంలో సీజేఐ మాత్రమే నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ కేఎం జోసెఫ్ చెప్పారు.అమరావతి రాజధాని కేసు చాలా పెద్దదని.. అన్ని అంశాలూ పరిశీలించి తీర్పు ఇవ్వాల్సి ఉంటుందని ఈ సందర్భంగా జస్టిస్ కేఎం జోసెఫ్ అన్నారు. అలా చేస్తేనే సార్థకత ఉంటుందని చెప్పారు. దీనిలో రాజ్యాంగపరమైన అంశాలు చాలా ఇమిడి ఉన్నాయన్నారు. అంతకుమించి ఈ కేసులో ఇంకేమీ వ్యాఖ్యానించలేనని చెప్పారు. తమ విజ్ఞప్తిని సీజేఐ ముందు ప్రత్యేకంగా ప్రస్తావించేందుకు అనుమతివ్వాలని ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోరగా ధర్మాసనం నిరాకరించింది.

# ఆందోళన కలిగిస్తున్న అడెనోవైరస్..





### 24గంటల్లో ఏడుగురు చిన్నారులు మృతి..!

గత కొన్ని రోజులుగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అడోనోవైరస్ కేసులు పెరుగుతున్న విషయం తెలిసిందే. వైరస్ కారణంగా రెండేండ్ల లోపు చిన్నారులు ఆసుపత్రిపాలవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కాగా, గత 24 గంటల్లో అడోనోవైరస్ కారణంగా ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు.గత 24 గంటల్లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ కారణంగా ఏడుగురు చిన్నారులు మరణించినట్లు ప్రభుత్వం గురువారం ప్రకటించింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12 అడెనోవైరస్ మరణాలు నమోదయ్యాయని, వారిలో ఎనిమిది మందికి పలు సమస్యలు ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపింది. 'గత 24 గంటల్లో వైరస్ కారణంగా ఏడుగురు చిన్నారులు మృతి చెందారు. కోల్‌కతాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐదుగురు, బంకురా సమ్మిలాని మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఈ వైరస్ కారణంగా 12 మంది మరణించారు. వారిలో ఎనిమిది మందికి పలు సమస్యలు ఉన్నట్లు గుర్తించాం. **(మిగతా 2లో..)**

### కట్టుకున్న భార్యను 14ఏళ్ల పాటు చీకటి గదిలో బంధించిన భర్త



(వివరాలు 2లో..)




# మురిసిన కమలం

### భాజపాదే త్రిపుర, నాగాలాండ్.. మేఘాలయలో హంగ్





సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలకమైన ఈశాన్య పోరులో కాషాయ పార్టీ గట్టెక్కింది. మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని నిలబెట్టుకుంది. త్రిపుర , నాగాలాండ్‌లో భాజపా కూటమి జయకేతనం ఎగురవేయగా.. మేఘాలయ లో సీఎం కాన్రాడ్ సంగ్మాకు చెందిన ఎన్పీపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే మెజార్టీ మార్క్ దాటకపోవడంతో సంగ్మా మరోసారి భాజపాతో చేతులు కలిపే అవకాశాలు లేకపోలేదు.

**'తిప్రా' ఝలక్ ఇచ్చినా.. మెజార్టీ భాజపాకే**

త్రిపురలో మొత్తం 60 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మ్యాజిక్ ఫిగర్ 31ని దాటాలి. గత ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించిన కాషాయ పార్టీ.. ఈసారి కాస్త కష్టంగానే గట్టెక్కింది. ఈ ఎన్నికల్లో మళ్లీ ఐపీఎఫ్ టీతో పొత్తు పెట్టుకున్న భాజపా . ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని దాటి 33 స్థానాలు దక్కించుకుంది. కాంగ్రెస్–వామపక్షాల కూటమి మరో 14 చోట్ల గెలుపొందగా.. తొలిసారి ఎలియన్ పోటీ చేరిన వారి పార్టీ 13 చోట జయకేతనం ఎగురవేసింది.గత ఎన్నికల్లో భాజపా ఒక్కటే సొంతంగా 30 సీట్లను కైవసం చేసుకుంది. మిత్రపక్షమైన ఐపీఎఫ్టీతో (ఇండిజినియస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) కలిసి44స్థానాలతో భాజపా ప్రభుత్వాన్ని **(మిగతా 2లో..)**

## మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: పర్యాటక మంత్రి రోజా



జగ్గయ్యపేట మార్చి 2 ప్రజా పాలన ప్రతినిధి:రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కులాలు,మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక క్రీడల శా ఖ మంత్రివర్యులు ఆర్కే రోజా తెలిపారు, మూడు న్న ర ఏళ్ల పాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వే స్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళా ప క్షపాతిగా నిరూపించుకున్నారని కొనియాడారు.బుధ వారం నాడు రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయ భానుఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి మహిళా కబ డ్డీ పోటీల విజేతలకు బహుమతులను అందించేందు కు జగ్గయ్యపేటకు విచ్చేసిన సందర్భంగా సామినేని విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మ న్ శ్రీమతి సామినేని విమలభాను,వారి తనయులు యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బా బు మంత్రి రోజాని ఘనంగా సన్మానించారుఈ సంద ర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ జగనన్న పా లన లో మహిళలు మహారాణులుగా రాణిస్తున్నారు. రా ష్ట్రంలో మహిళల పక్షపాతిగా మన జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాలలో రాణించడంతోపాటు విజయాలు సా ధిస్తున్నారు అని అన్నారుఅనంతరం సామినేని విమ లభాను ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామినేని వి మల భానుని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప రిషత్ చైర్మన్ ఉప్పల హారిక,నియోజకవర్గ మ హిళా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్ కు తెదేపా మద్దతు



ఏలూరు, మార్చి 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల స్థానికసంస్థల శాసనమండలి సభ్యుల ఎన్నికలలో ఏపీ పంచాయతీ ఛాంబర్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు ఉమ్మడి జిల్లాల తెలుగుదేశంపార్టీ మద్దతు తెలుపుతుందని ప.గో.జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఏలూరు తెదేపా కార్యాలయంలో గురువారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సీతారామలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక సంస్థల నిధులను దారిమళ్లించి అభివృద్ధిని నిర్వీరం చేస్తున్నందున ఉ మ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, నగర కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు విజ్ఞతతో ఆలోచించి విజ్ఞావంతుడు స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఈనెల 13వతేదీన జరగనున్న స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించి శాసనమండలికి పంపించాలని స్థానిక సంస్థల ఓటర్లను కోరారు. రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కే.జవహార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామ సీమలన్నీ అందకారంలోకి వెళ్లిపోయాయని అనేక సంస్థల నిధులను దారి మళ్లించి దుర్వినియోగం చేస్తున్న జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే టిడిపి మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు అన్ని రాజకీయపార్టీలు మద్దతు తెలుపి గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో ఏలూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి కరణం పెద్దిరాజు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## సామరస్య పూర్వంగా ప్రజలకు పోలీసులు సేవలు అందించాలి - జిల్లా ఎస్పీ జాషువా



గుడివాడ : ప్రజలతో మమేకమవుతూ సామరస్య పూర్వకంగా పోలీస్ సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించిన జిల్లా ఎస్పీ జాషువా బుధవారం స్థానిక గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి సత్యానందంతో కలసి జిల్లా ఎస్పీ జాషువా అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడలో డిఎస్పి సత్యానందం పర్యవేక్షణలో పోలీస్ సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎక్కువగా భర్య, భర్తల మధ్య ఎక్కువగా సమస్యలు ఏర్పాడం జరుగుతునయన్నారు. వారికి ప్రతేకంగా కౌన్సింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా పోలీసులు అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలీసులకు అవసరమైన విలువైన సమాచారాన్ని అందించడంలో మహిళా పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు జయకుమార్, గోవిందరాజులు, తులసీదర్, రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్ 2ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏ.పీ మార్క్ ఫెడ్ మ రియు నా ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మొండితోక జగ న్ మోహన్ రావు గురువారం ప్రారంభించారుఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం- అభివృ ద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, అన్నదాతలకు అండగా ఉండేందుకు పలు సంక్షేమ పథకాలను ప్రవే శ పెట్టడంతో పాటు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేం దుకు పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలి పారు, కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగలను క్వింటాకు కనీస మద్దతు ధర రూ.5335/- లు అందజేయడం జరుగుతుందన్నారు, రైతులు ఆ రుగాలం కష్టపడి పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభు త్వం కృషి చేస్తుందన్నారు, రైతులందరూ కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని- ప్రైవేటు వ్యక్తులకు శనగలు అమ్మి మోసపోకూడదని, కొనుగోలు కేం ద్రం లో శనగలు అమ్మి అధిక లాభాలు గడించాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోటేరు మల్లేశ్వరి సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ- వైస్ ఎంపీపీలు మలక్ బషీర్- బండి మల్లికా ర్జునరా వు, ఆదాం, గ్రామ సర్పంచ్ లు వేల్పుల సునీత శ్రీనివా సరావు, యద్దనపూడి జోష్ణ, మండల కన్వీనర్ నన్నప నేని నరసింహారావు, నాయకులు చింతా రవీంద్ర, మా గంటి వినయ్ భూషణ్ ,తిరుమలరావు, బుడ్డి సత్యం, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని మార్గం అనుసరణీయం: జీయర్ స్వామి



నరసాపురం, మార్చి 2 (ప్రజాపాలన ప్రతినిధి) : భగవంతుడినే కాదు భక్తులను కూడా గౌరవించాలని త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో బాగంగా కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో గురు సహస్ర అవధాని కడిమిళ్ల వరప్రసాద్ అధ్యక్షతన బుధవారం రాత్రి నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి మాట్లాడారు. రామునితో పాటు ఆయన సోదరులు కూడా ధర్మాన్ని నిలబెట్టిన వారేనని అన్నారు. రాముని పూజించడం కాదు, ఆయన మార్గాన్ని అనుసరించాలని ఆయన ఉద్బోధించారు. ధర్మాన్ని ఆచరించకపోతే రాముడు ఎన్ని పూజలు చేసినా మెచ్చుకోరని సత్యము, ధర్మం రెండు కళ్ళు లాంటివని రెండింటినీ జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు సమాజానికి చేస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలను రామానుజ జీయర్ స్వామి కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిలాంబి వెంకటాచార్యులు, వంగల వెంకటాచార్యులు, పేరాల మోహన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్ 2 ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని గండేపల్లి గ్రామంలో "గండేపల్లి టు జమ్మవరం బోధవాడ" వరకు గల 4.2 కీ.మీ పరిధి గల ఆర్ అండ్ బి రోడ్ కు ప్రత్యేక నిధులు రూ.40.00 లక్షలఅంచనా వ్యయంతో చేపట్టనున్న మరమత్తుల పనులకు శాస నసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం శంకుస్థాపన నిర్వహించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మ త్తు లు మరియు రోడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిం చారని, రోడ్లను బాగు చేసేందుకు ప్రత్యేక నిధులు కే టాయిస్తున్నారని తెలిపారు, అదేవిధంగా నందిగామ నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నో చుకోని రోడ్లకు నూతన వైభవం కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే నియోజక వర్గంలోని రోడ్ల స్థితిగతులపై ప్రత్యేక నివేదికలు రూ పొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధుల మం జూరుకు చేస్తున్నామన్నారు, ఇప్పటికే మంజూరైన నిధులతో నియోజకవర్గంలో పలు రోడ్ల మరమ్మతు లు చేపట్టామని చెప్పారు, గండేపల్లి నుంచి బోదవాడ వెళ్లే ప్రధాన రహదారి గుంతలుగా మారడంతో ప్రయా ణికులు- ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, నేడు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేయ డంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, ఆర్ అండ్ బి డిఈ వై.శశి భూషణ్, ఏఈ పి.సురేష్, నాయకులు మట్టా శ్రీ నివాస్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నా రు .

## పాటల సీడీని ఆవిష్కరించిన మంత్రి రోజా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 2 ప్రజాపాలన ప్రతినిధి:బుధవా రం జరిగిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలలో గె లుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కా ర్యక్రమంలో భాగంగా రాష్ట్ర టూరిజం సాంస్కృతి క, యువజన శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా,రాష్ట్ర ప్ర భుత్వవిప్ సామినేని ఉదయభాను,వారి సతీమణి సామినేని విమలభాను,వారి తనయులు యువనా యకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ,ఎమ్మె ల్సీ మొండితోక అరుణ్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ ఉ ప్పల హారిక చే పెనుగంచిప్రోలు మండల సచివాలయ కన్వీనర్ శామ్యూల్ కన్నమాల నియోజకవర్గం నుండి జగనన్న వాలంటీర్ల పై రచించిన పాట సీడి ని ఆవిష్క రించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మ న్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభా కర్, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్ బాజీ,కౌన్సిలర్ వట్టెం మనోహర్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిక చేసిన 14 కీలక రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణ కార్యక్రమం ఉంటుంది. ఇందుకు సంబంధించి సెక్టరల్ సెషన్స్ కూడా జరగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తలతో సీఎం జగన్ వారితో బ్యాక్ టూ బ్యాక్ మీటింగ్ లో పాల్గొంటారని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

**పెట్టుబడుల ద్వారా అధిక ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

సీఎం జగన్ అంటే క్రెడిబిలిటీ వారి నాయకత్వం పెట్టుబడిదారులకు సహకరిస్తుంది అనే నమ్మకాన్ని రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలకి కల్పించామన్నారు. నేడు కూడా అదే నమ్మకాన్ని గ్లోబల్ పారిశ్రామిక వేత్తలకు కల్పించనున్నామని తెలిపారు. రాష్ట్ర ఎకానమీని అభివృద్ధి చేయడం, అంతేకాకుండా యువతకు ఉపాధి కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వివరించారు. 46 దేశాల ప్రముఖులు వచ్చేస్తున్నారు. 8 నుంచి 10 మంది అంబాసిడర్స్ కూడా వస్తున్నారని.. వారికి శుక్రవారం సాయంత్రం 7 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందరికీ విందు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. డెలిగేట్స్ కు ఆంధ్రా రుచులను పరిచయం చేయబోతున్నామని వెల్లడించారు.

## మురిసిన కమలం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసింది. రాజా ఎన్నికల్లో మాణిక్య రాజవంశానికి చెందిన ప్రద్యోత్ బిక్రమ్ వర్మ సారథ్యంలో ఏర్పడ్డ తీస్తా మోడా పార్టీ నుంచి బాజపాకు గట్టి పోటీ ఎదురైంది. దీంతో భాజపా స్వల్ప మెజార్టీకే పరిమితమైంది.

**కమలనాథులచే నాగాలాండ్..**

ఇక నాగాలాండ్‌లో ఎన్డీపీపీ తో కలిసి సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్న కమలనాథులు.. ఈసారీ కూడా అధికారాన్ని నిలబెట్టుకోగలిగారు. ఈ రాష్ట్రంలోనూ (30) అసెంబ్లీ స్థానాలుండగా.. ఎన్టీపీపీ- లాజపా 1. కూటమి 38 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. ఎన్పీపీ 4. ఎన్పీఎఫ్ 2, ఇతరులు 16 స్థానాల్లో విజయం సాధించారు. దీంతో మరోసారి ఇక్కడ కాషాయ ప్రభుత్వం రానుంది.

**కాస్త దూరంలో నిలిచిన సంగ్మా**

ఈ సారి మేఘాలయ పోరు రసవత్తరంగా మారింది. గతంలో భాజపా, యూడీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఎన్పీపీ నేత కాన్రాడ్ సంగ్మా .. ఈ సారి ఎన్నికలకు ముందే కాషాయ పార్టీతో బంధాన్ని తెంచుకున్నారు. ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన ఎన్పీపీ.. తాజాగా వెలువడిన ఫలితాల్లో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజార్టీ మార్కు సంగ్మా కాస్త దూరంలో నిలిచిపోయారు. తాజా ఎన్నికల్లో ఎన్పీపీ 27 చోట్ల విజయం సాధించగా... బాజపా 2, టీఎంసీ 5, కాంగ్రెస్ 5. ఇతరులు 20 చోట్ల విజయం సాధించారు. ప్రాంతీయ పార్టీ యూడీపీ 10 సీట్లు దక్కించుకుంది.

## కట్టుకున్న భార్యను 14ఏళ్ల పాటు చీకటి గదిలో బంధించిన భర్త

(మొదటి పేజీ తరువాయి)

విజయనగరం: కట్టుకున్న భార్యను పద్నాలుగేళ్లపాటు చీకటి గది లో బంధించాడు.. కట్టుకున్న పాపానికి బంధీని చేసి కన్నవారికి, బాహ్య ప్రపంచానికి దూరం చేశాడా ప్రబుద్ధుడు. తప్పుడు, చెప్పుడు మాటలు విని తోడుండాల్సిన వాడు.. ఒంటరిని చేసి మానసికంగా వేధించాడీ దుర్మార్గుడు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పద్నాలుగేళ్ల పాటు నరకం చూపించాడు. పవిత్ర న్యాయవాద వృత్తిలో ఉండి అతనే సర్వస్వం అనుకున్న భార్యకు చుక్కలు చూపించాడు ఆ శాడిస్టు భర్త. చీకటి గదిలో మగ్గిన ఆ మహిళ పరిస్థితి అందరినీ కలచివేసింది. తట్టుకోలేని ఆమె తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించడంతో బాధితురాలికి విముక్తి లభించింది. చాలాకాలం తర్వాత కూతురిను చూసిన తల్లి కన్నీటి భాష్పాలు అందరికీ కంటతడి పెట్టించాయి.వివరాల్లోకి వెళితే.. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన సాయి సుప్రియకు విజయనగరం పట్టణానికి చెందిన గోదావరి లాయర్ మధుసూదన్‌తో 2008లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం కూడా ఉన్నారు. న్యాయవాది మధుసూదన్ తన తల్లి, తమ్ముడి మాటలు విని కట్టుకున్న భార్యను బయట ప్రపంచానికి దూరం చేశాడు. ఏకంగా పద్నాలుగేళ్లపాటు చీకటి గదిలో బంధించాడు. ఎప్పుడూ బయటకు తీసుకు వచ్చేవాడు కాదు. పిల్లల్ని కూడా తల్లిదగ్గరకు వెళ్లనివ్వడు. తన తల్లితోనే పిల్లల ఆలనా పాలనా చూపించేవాడు. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు పద్నాలుగేళ్లు నరకం చూపించాడు.మధుసూదన్ బంధువులు, సాయిసుప్రియ తల్లిదండ్రులు ఆరాతీస్తే నేను లాయర్‌ని అని బెదిరించేవాడు. తమ కుమార్తె బతికి ఉందో లేదో కూడా తెలియని స్థితిలో సాయి సుప్రియ తల్లిదండ్రులు తల్లిడిల్లిపోయారు. దిక్కుతోచని స్థితిలో తమ కుమార్తె ఏమైందో తెలియక 14ఏళ్లు నరకయాతన అనుభవించారు. చివరికి న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకొని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

## ఆందోళన కలిగిస్తున్న అడెనోవైరస్..

(మొదటి పేజీ తరువాయి)

వైరస్ లక్షణాలతో ఉన్న వారి నమూనాలను పరీక్షల కోసం పంపాం. వారి ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది' అని ప్రభుత్వం వెల్లడించింది. కాగా, రాష్ట్రంలో గత నెలలో 5,213 ఏఆర్ఐ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ సీజన్‌లో తీవ్రమైన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు సర్వసాధారణమని.. జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యమని చెప్పారు. పరిస్థితి ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 121 ఆసుపత్రుల్లో 600 మంది పిల్లల వైద్యులతో పాటు 5,000 పడకలను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు.

ఇదిలాఉండగా.. రాష్ట్రంలో అడెనో వైరస్ పరిస్థితిపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. సంబంధిత అధికారులతో చర్చించి.. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వైద్య సిబ్బంది, ఇతర ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర హెల్ప్‌లైన్ 1800-313444-222 నెంబర్లను ప్రకటించారు.

అడెనో వైరస్ సోకితే కనిపించే లక్షణాలివే..

అడెనోవైరస్ సోకడం వల్ల తేలికపాటి జలుబు లేదా ఫ్లూ, జ్వరం, గొంతు నొప్పి, తీవ్రమైన ఉపిరితిత్తుల సమస్య, న్యుమోనియా, కండ్లకలక, కడుపులో మంట, తీవ్రమైన గ్యాస్ట్రోఎంటెరిటిస్ వంటి లక్షణాలు ఉ ంటాయని వైద్యులు తెలిపారు. తేలికపాటి నుంచి తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీస్తుందని చెప్పారు. బలహీనమైన రోగనిరోధక శక్తి, శ్వాసకోశ లేదా గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వ్యక్తులు అడెనోవైరస్ వల్ల తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉ ంటుందని వివరించారు. అన్ని వయసుల వారిని ఈ వైరస్ ప్రభావితం చేస్తుందన్నారు. రోగులు దగ్గడం, తుమ్మడం, తాకడం వల్ల, మలమూత్రాల ద్వారా కూడా ఇది వ్యాప్తి చెందుతుందని వెల్లడించారు.

ఈ వైరస్ 0-2 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సంక్రమణకు ఎక్కువగా గురవుతారని.. ఈ కేసులను ఇంట్లోనే చికిత్స చేయవచ్చని వైద్యులు తెలిపారు. పిల్లల్లో, అడెనోవైరస్ సాధారణంగా శ్వాసకోశ, ప్రేగులలో ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని పేర్కొంటున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

అడెనోవైరస్ సోకిన వారికి నిర్దిష్ట చికిత్సా విధానం లేదని వైద్య నిపుణులు తెలిపారు. అలాగే ఆమోదించిన యాంటీవైరల్ మందులు కూడా లేవని చెప్పారు. నొప్పి నివారణ మాత్రల ద్వారా తేలికపాటి లక్షణాలు తగ్గుతాయని అన్నారు. వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించడమే ఉ త్తమ మార్గమని వెల్లడించారు. ఎల్లప్పుడూ సబ్బుతో చేతులు కడుక్కోవాలని, పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

## యాంటీ లార్వా ఆపరేషన్ డ్రైవ్ ను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

### దోమల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై ఎమ్మెల్యే మల్లాది విష్ణు సమీక్ష



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: దోమల నియంత్రణకు యాంటీ లార్వా ఆపరేషన్ డ్రైవ్ ను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో మలేరియా అధికారులతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హై రిస్క్ ప్రాంతాలపై ఆరా తీశారు. మలేరియా – 3, 4, 6 ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా సిబ్బందిని, ఫాగింగ్ ఆటోలు, హ్యాండ్ స్ప్రేయింగ్ యంత్రాలని పెంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి కేంద్రాలను ఎప్పటికప్పుడు గుర్తించి.. లార్వా దశలోనే నియంత్రించడంపై దృష్టిసారించాలన్నారు. మురికి కుంటలు, కాలువలలో గుర్రపుడెక్కను తొలగిస్తూ రసాయనాలను పిచికారి చేయాలన్నారు. కాలువలు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధికై నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. పగలు రాత్రి రెండు పూట్ల ఫాగింగ్ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యత గురించి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అలాగే మలేరియా సిబ్బందికి, సచివాలయ కార్యదర్శులకు మధ్య సమన్వయం తప్పనిసరి అని సూచించారు. సమీక్షలో బయాలజిస్ట్ సూర్య నాయక్, మలేరియా ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



పాలకొల్లు, మార్చి 2 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వ చీఫ్ విప్ మదునూరి ప్రసాదరాజు కుమార్తె వివాహానికి హాజరుకానున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్మాణంలో ఉన్న హెలిప్యాడ్ ను ఇంచార్చి జిల్లా జాయింటు కలెక్టరు ఎం. సూర్యతేజ గురువారం పరిశీలించారు. యలమంచిలి మండలం కాజ బైపాస్ ను అనుకుని ఉన్న నరేంద్రస్వామి దేవస్థానానికి చెందిన ఖాళీ స్థలంలో నిర్మిస్తున్న హెలిప్యాడ్ ను అధికారులతో కలిసి ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ పరిశీలించి హెలిప్యాడ్ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చెయ్యాలని ఏ విధమైన లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. శాఖలవారీగా కేటాయించిన పనులు వేగవంతం చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారి ఎస్.లోకేశ్వరరావు, తహాశీల్దారు లక్కు నరసింహా రావు, ఎంపీడీవో సి హెచ్ త్రిశూల పాణి, సహాయ ఇంజనీరు టి. నిక్కీక్రజ్ పాల్గొన్నారు.

## 35 వార్డు సచివాలయం సిబ్బంది పనీతీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడ : స్థానిక 35 వార్డు సచివాలయాన్ని అకస్మికంగా మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తనీఖీ చేశారు. బుధవారం స్థానిక 35వ వార్డులోని సచివాలయాంలోని రికార్డులపై అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సచివాలయంలో రికార్డులు సక్రమంగా లేకుంటే చర్యలు తప్పని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా సచివాలయ ఉద్యోగులు పాటించాలని, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

### అవి పులి అడుగు జాడలు కాదు: ఫారెస్టు అధికారులు

గోకవరం ప్రజా పాలన మార్చ్ 2: మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో పొలాల్లో పులి సంచరిస్తున్నట్టుగా జరుగుతున్న ప్రచారంపై గురువారం అటవీ శాఖ అధికారులు గ్రామంలోని క్షేత్రస్థాయిలో పొలాల్లోకి వెళ్లి ఆయా ప్రాంతాలను పరిశీలన చేశారు. రైతులు చూపించిన పాదముద్రలను పరిశీలించి అవి పులి అడుగుజాడలు కాదని వారికి తేల్చి చెప్పారు. పొలాల్లో ఉన్న రైతులందరితో మాట్లాడి కనిపించిన అన్ని అడుగుజాడలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పీ వెంకట్రావు మాట్లాడుతూ, ప్రజలు ఏ విధమైన భయాందోళనలు చెందవలసిన అవసరం లేదని రైతాంగం తమ పనులు యధావిధిగా చేసుకోవచ్చని తెలియజేశారు. ఏదైనా అనుమానం వస్తే అటవీ అధికారులు సంప్రదించాలని సూచించారు. అలా చేస్తే చట్ట పరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏదైనా సందర్భాల్లో అడవి పందులు అడవి జంతువులు రైతుల పొలాలు ధ్వంసం చేసిన సందర్భాల్లో అటవీ అధికారులకు తెలియజేస్తే అవి పరిశీలించి అవసరం అయితే నష్టపరిహారం మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సుబ్బయ్యమ్మ , బీట్ ఆఫీసర్ ఎం వెంకట్రావు, రైతులు గంగిశెట్టి వెంకటేశ్వరరావు కలిశెట్టి సత్తిబాబు, నల్లల రాంబాబు (రాముడు), కోలా చక్రం, సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్,రెవెన్యూ అధికారులు మరియు పారిశ్రామికవేత్తల చేతులు మీదుగా ప్రజా పాలన 2023 రెండవ క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తపేట ఆర్ డి ఓ ముక్కంటి, డి యస్ పి రమణ, అమలాపురం ఆర్ టి ఓ అశోక్ ప్రతాప్. గార్లు

కొత్తపేట పిబ్రవరి 02 ప్రజాపాలన ప్రతినిధి : రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజాపాలన స్నేహ టీవీ న్యూస్ ఛానల్ ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ మరియు అధికారుల దృష్టికి తీసుకు వెళుతూ.. ప్రజా సేవలో ముందుకు దూసుకుపోతున్న మన ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక, నూతనంగా ఏర్పడిన అంబేడ్కర్ కోనసీమ జిల్లా, లో జిల్లా ఇంచార్జి నేరేడుమిల్లి వినయ్ కుమార్ ద్వారా పత్రికను పరిచయం చేస్తూ.. ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తల ద్వారా పాఠకులకు దగ్గరవుతూ... నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ. 2023 నూతన క్యాలెండర్ ను జిల్లాలలో పోలీస్,రెవెన్యూ అధికారులు మరియు పారిశ్రామికవేత్తల చేతులు మీదుగా ప్రజా పాలన జాతీయ తెలుగు దినపత్రిక 2023 నూతన చివరి రెండవ క్యాలెండర్ ఆవిష్కరించారు.స్థానిక జిల్లా కొత్తపేట డివిజన్ రెవిన్యూ అధికారి ( ఆర్డీవో) ఎం ముక్కంటి, డివిజన్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (డి ఎస్ పి) కె వి రమణ, పి గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్ ,అమలాపురం తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు , అమలాపురం ఆర్టీవో అశోక్ ప్రతాప్, అమలాపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శంకర్, రెవెన్యూ యూనియన్ నాయకులు దివాకర్, పి. గన్నవరం ఎమ్మార్వో ఠాగూర్, అయినవిల్లి ఎమ్మార్వో రియాజ్ హుస్సేన్ మరియు డిప్యూటీ తాసి ల్దార్ అశోక్ కుమార్, అయినవిల్లి పీహెచ్ డాక్టర్ మంగాదేవి, అయినవిల్లి పి గన్నవరం మండల ఎంపీడీవో దీక్షితులు,అయినవిల్లి సబ్ ఇన్స్పెక్టర్ వై నాగేశ్వరరావు పి గన్నవరం ఏఎస్ఐ ఇళ్ల ఏడు కొండలు, అల్లవరం ఏఎస్ఐ జంగా సత్యనారాయణ, డిపిఓ చంద్రమోహన్, శాంతి వోకేషనల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ దేవరపల్లి శాంతి కుమార్, మరియు మా ప్రజాపాలన న్యూస్ పేపర్ కు సాయ సహకారాలు అందిస్తున్న అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు మరియు పారిశ్రామిక వేత్త జాస్తి శ్రీనివాస్ బ్రదర్స్, వారి చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజాపాలన తెలుగు జాతీయ దినపత్రిక ఇన్చార్జ్ మరియు ఆన్ లైన్ రిపోర్టర్ నేరేడుమిల్లి వినయ్ కుమార్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరంతా జర్నలిస్ట్ వినయ్ ను అభినందించారు.

## సైన్యంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న యువత ఈ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి: కలెక్టర్ శుక్లా.



అమలాపురం పిబ్రవరి02 ప్రజాపాలన ప్రతినిధి. :డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అగ్నిప థ్ పథకం కింద 2023–24 నియామ క సంవత్సరానికిగాను అగ్నివీర్ల ఆ న్లైన్ ఎంపిక పరీక్ష రిజిస్ట్రేషన్ కో సం 15 మార్చి, 2023 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తెరచి ఉంటుందని లాగిన్ అయి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శు క్లా ఈరోజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైన్యంలో పనిచేయుటకు ఆసక్తి ఉన్న యువత ఈ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అగ్నిపథ్ పథకం కింద రిక్రూట్మెంట్ సంవత్సరం 2023–24 కోసం అగ్ని వీర్ ఇన్టేక్ యొక్క ఆన్లైన్ ఎంపిక కోసం అవివాహిత పురుష అభ్య ర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన అభ్యర్థులు ప్రస్తుత నోటి ఫికేషన్ ప్రకారం అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్మాన్ 10వ తరగతి ఉత్తీర్ణత, మరియు అగ్నివీర్ ట్రేడ్స్ మాన్ 8వ తరగతి ఉత్తీర్ణత కేటగిరీల కోసం దరఖాస్తులు జాయిన్ ఆర్మీ వెబ్సైట్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తు చేసు కోవడానికి ఆహ్వా నించబడుతున్నా యన్నారు. అగ్నిపత్ పథకం కింద 2023–24 నియామక సంవత్సరాని కి అగ్నివీర్ ఆన్లైన్ ఎంపిక పరీక్ష కోసం రిజిస్ట్రేషన్ 15 మార్చి, 2023 వరకు తెరిచి ఉంటుందన్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు (www.joinindianarmy.nic.in) లో లాగిన్ అయి నమోదు చేసుకో వాలన్నారు.అగ్నివీర్ల నియామకం రెండు దశల్లో జరుగుతుందన్నారు. మొదటిది ఆన్లైన్ కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (ఆన్లైన్ సి ఈ ఈ ) 17 ఏప్రిల్ 2023 నుండి 04 మే 2023 వరకు వివిధ కేంద్రాలలో నిర్వహించబడుతుందన్నారు. రెండవది షార్ట్లిస్ట్ చేయబడిన అభ్యర్థులు నియమించబడిన రిక్రూట్మెంట్ ర్యాలీ వేదిక వద్ద రిక్రూట్మెంట్ ర్యాలీకి నిర్దేశించిన తేదీ మరియు సమయాన్ని నివేదిం చాలన్నారు. జిల్లాలో సైన్యంలో చేరా లనుకునే యువతకు చేరువయ్యే ప్రయత్నాలు జరుగు తున్నాయన్నా రు. రిజిస్ట్రేషన్, దరఖాస్తు కోసం ఆన్లైన్ విధానంతో పాటు ర్యాలీ నోటిఫికేషన్ ప్రతి ఒక్కరికి చిరునా మాతో కూడిన లేఖలతో జతచేయ బడిందన్నారు.

## రసాయన ఎరువులు వద్దు.. నవధాన్యాలు ముద్దు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: గొల్లలాగుంట గ్రామంలో పకృతి వ్యవసాయ విభాగం కాకినాడ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ జె. ఎలియాజర్ మరియు గ్రామ సర్పంచ్ గారైన రామకృష్ణ రాజు మాస్టర్ ట్రైనర్ సంతోష్ ఆధ్వర్యంలో ఈరోజు నవధాన్యాల సాగు పై అవగాహన ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంటీ సంతోష్ మాట్లాడుతూ ప్రధాన పంటలైన ఖరీఫ్, రబి పంటలకు ముందు భూసారం పెంచడానికి నవధాన్యాల పాత్ర ముఖ్యమని నవధాన్యాల సాగు చేయడం వల్ల భూములో అధిక సంఖ్యలో సూక్ష్మజీవులు, సూక్ష్మ పోషకాలు పెంపొందించడం వల్ల ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు, అవసరం లేకుండా అధిక దిగుబడి తో పాటు నాణ్యమైన ఆరోగ్యకరమైన పంటలు పండించడం జరుగుతుంది. నవధాన్యాల సాగుతో భూములు జీవవైవిద్యం ఏర్పడి పంటలకు కావలసిన పోషకాలు లభ్యం అయ్యి భూములు తేమశాతం పెంచడమే కాకుండా అధిక దిగుబడును ఇవ్వడం జరుగుతుంది ఒకటన్ను పచ్చిరొట్ట ద్వారా సుమారు 30 టన్నుల సేంద్రియ కర్బనం, భూములో సహజ సేంద్రియ ఎరువుగా తయారవుతుంది అని చెప్పడం జరిగింది అనంతరం లిరసాయన ఎరువులు వద్దు– నవధాన్యాలు ముద్దులి అనే నినాదంతో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్ పి పి హెచ్ స్కూల్ హెచ్ఎం మరియు గ్రామ సర్పంచ్ గారైన రామకృష్ణ రాజు వివిఎ రఘు డ్వాక్రా యానిమేటర్స్ మరియు గ్రామ రైతులు పకృతి వ్యవసాయ సిబ్బంది అందరు పాల్గొనడం జరిగింది.

## పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ని కలిసిన నియోజకవర్గ జనసేన నాయకులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని వారి స్వగృహంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో జగ్గంపేట నియోజకవర్గం ఒక ప్రత్యేకమైన నియోజకవర్గమని సంభోదిస్తూ మన నియోజకవర్గంలో ఇటీవల చెక్కుల పంపిణీ విషయపై ఆయన సందర్శించిన సందర్భాన్ని గుర్తు చేస్తూ సభ్యత్వాలు బాగా చేయాలని నియోజకవర్గంలో పార్టీని గ్రౌండ్ స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ప్రతీ రాజకీయ పార్టీలో కార్యకర్తలే మూల స్థంబాలు లాంటి వారని పార్టీ రేపటి విజయానికి కార్యకర్తలే బలం అని చెప్పారు. మార్చి తరువాత భారీ ఎత్తున చేరికలు ఉంటాయని, నియోజకవర్గ పలు సమస్యలపై సుదీర్ఘంగా అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని కూడా పార్టీ గుర్తిస్తుందని మీకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుంది అని చెబుతూ నిరంతరం పార్టీ అభివృద్ధి మరియు రాష్ట్ర ప్రజలకోసం ఆలోచించే పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తి వెనక మనం పనిచేయడం అదృష్టమని,నిజంగా అంత గొప్ప నాయకుడు మనకు దొరకడం మన అదృష్టంగా భావించాలి అంటూ ఎంతో విలువైన సమయాన్ని, సమాచారాన్ని మాకు ఇచ్చి ఆయన అనుభవాన్ని మాకు పంచి మాలో ఎంతో ఉత్సాహాన్ని కలిగించారు. జనసేన పార్టీతో మా సుధీర్ఘ ప్రయాణంలో మనోహర్ ఎన్నోసార్లు కలిసినా ఈ సమయం, సందర్భం చాలా ప్రత్యేకమైందమని బుదిరెడ్డి శ్రీనివాస్ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తెపారు. ఈ సందర్భంలో కలసినవారు కిర్లంపూడి మండలాధ్యక్షులు ఉలిసి అయిరాజు, పాలిశెట్టి సతీష్, గాది రాంబాబు పలవురు కలిసారన్నారు.

## మానవత్వం చాటిన వాలంటీర్ను అభినందించిన ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : సీఎం జగన్మోహన్ రెడ్డి గారు వాలంటీర్స్ మీద పెట్టుకున్న నమ్మకని ప్రజలకు సేవలు అందించడంలో వాలంటీర్స్ గొప్పతనం మరొకసారి మేమున్నాము అని తెలియ చెప్పిన వాలంటీర్ వెంకటలక్ష్మి కి అభినందనలు , కాకినాడ జిల్లా కిర్లంపూడి మడలం సోమవారం గ్రామం లో 12 వర్డ్ లో దరబల్ల అప్పలరాజు ప్రమాదం జరిగి కాళ్లకు గాయం అవడం తో కాకినాడ హాస్పిటల్ కళ్ళకు సర్జరీ జరిగి రాలేని పరిస్థితులు ఉన్న ఆయనకు కాకినాడ హాస్పిటల్ కి వెళ్లి పెన్షన్ అందించిన సోమవారం గ్రామానికి చెందిన కుండేటి వెంకట లక్ష్మీ గారికి అభినందనలు తెలియజేసిన జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ గారు, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శుక్రవారం 03, మార్చి 2023

## అమెరికన్ నగరంలో కులవివక్ష నిషేధం

సిస్కో కంపెనీలో పని చేస్తున్న దళిత సామాజిక తరగతికి చెందిన ఒక ఇంజనీరు అదే కంపెనీలో మేనేజర్లుగా పని చేస్తున్న మరో ఇద్దరు అగ్రకులాలుగా పరిగణించే వారు తన పట్ల వివక్ష చూపారన్న ఫిర్యాదు మీద సదరు కంపెనీ ఎలాంటి చర్య తీసుకోకపోగా తమ దగ్గర అలాంటి వివక్ష లేదని చెప్పుకుంది. ఫిర్యాదు చేసిన దళితుడిని పక్కన పెట్టింది. ఈ వార్త వెల్లడికాగానే అమెరికాలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న 'ఈక్వాలిటీ లాబ్స్'కు... ఫేస్‌బుక్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబిఎం వంటి కంపెనీలలో కూడా అలాంటి పరిస్థితి ఉందంటూ అనేక ఫిర్యాదులు అందాయి. ఒత్తిడి పెరగటంతో సిస్కో సంస్థ జరిపిన విచారణలో వివక్ష నిజమే అని తేలింది. అమెరికాలో ఉన్న చట్టాల ప్రకారం కులం, తెగలకు సంబంధించి ఎలాంటి రక్షణ చట్టాల్లో లేనందున ఈ కేసును కొట్టివేయాలని కోర్టును కోరింది. ఈ కేసులో ఒక పక్షంగా చేరిన ఒక హిందూత్వ సంస్థ హిందూయిజానికి వివక్షకు సంబంధం లేదంటూ వాదనలు చేస్తున్నది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది. ఎక్కడైతే కుల వివక్ష పాటించబడుతున్నదో దానికి భారతీయులు కారణం కావటం సిగ్గుతో తల దించుకోవాల్సిన అంశం. ఎక్కడైతే అంటరానితనం మీద గళమెత్తారో అక్కడ కమ్యూనిస్టులు ఉండటం సగర్వంగా తల ఎత్తుకొనే పరిణామం. అమెరికాలో ఇప్పుడు జరిగింది అదే. కొద్ది రోజుల క్రితం కులవివక్షను నిషేధిస్తూ తీర్మానం చేసిన అమెరికాలోని ఏకైక నగరంలో సియాటిల్ కాగా అందుకు ఆద్యురాలు, కమ్యూనిస్టు కౌన్సిలర్ క్షమా సావంత్ అనే 49 సంవత్సరాల భారతీయ మహిళ. తొలిసారి ఎన్నికైనపుడు కనీస వేతనం గంటకు 15 డాలర్ల కంటే తక్కువ ఉండరాదంటూ ఆమె ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. దాంతో అనేక నగరాల్లో అలాంటి తీర్మానాలకు తెర లేచింది. ఇప్పుడు కులవివక్షపై నిషేధం విధించాలంటూ ఆమె ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించింది. ఒక కమ్యూనిస్టుగా బాధ్యతల నిర్వహణలో సహజంగానే ఆమె కార్పొరేట్ల ఆగ్రహానికి గురయ్యారు. కౌన్సిలర్‌గా వెనక్కు పిలవాలంటూ తప్పుడు ఆరోపణలు చేసి ఓటింగ్ నిర్వహించారు. దానిలో కూడా ఆమె మెజారిటీ సాధించి తన సత్తాను చాటుకున్నారు. రాజీపడని ఒక సోషలిస్టును పదవి నుంచి తొలగించేందుకు చేసిన యత్నాలంటూ బ్రిటన్‌కు చెందిన ఇండిపెండెంట్ పత్రిక "అమెరికాకు మరింత మంది కమ్యూనిస్టుల అవసరం ఏమిటి?" అనే శీర్షికతో 2021 డిసెంబరు 14న ఒక విశ్లేషణ రాసింది. కరోనా ఆంక్షలు అమల్లో ఉన్నపుడు మేయర్ ఇంటి ముందు ఒక నిరసన ప్రదర్శనలో మాట్లాడినందుకు గాను ఆమెను కౌన్సిలర్‌గా తొలగించాలని చూశారు. బడా వాణిజ్యవేత్తలు, మితవాదులు, కార్పొరేట్ మీడియా, రాజకీయవేత్తలు, కోర్టులు ఆమెను వదిలించుకోవాలని చూసినట్లు ఆ పత్రిక రాసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఆఫ్రికన్లు, ఆసియన్లు, శ్వేతేతరులందరూ జాత్యహంకారానికి గురవుతున్నారు. భారతీయులు కూడా దానికి గురౌతున్నారు. కానీ వారిలో అగ్రకులం అనుకొనే వారు అక్కడ కూడా మిగతా వారి పట్ల కులవివక్షను పాటిస్తున్నారు. వీరిలో ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఉన్నారు. అమెరికాలో భారత సంతతికి చెందిన వారు మొత్తం పాతికలక్షల మంది వున్నారు. సిస్కో కంపెనీలో పని చేస్తున్న దళిత సామాజిక తరగతికి చెందిన ఒక ఇంజనీరు అదే కంపెనీలో మేనేజర్లుగా పని చేస్తున్న మరో ఇద్దరు అగ్రకులాలుగా పరిగణించే వారు తన పట్ల వివక్ష చూపారన్న ఫిర్యాదు మీద సదరు కంపెనీ ఎలాంటి చర్య తీసుకోకపోగా తమ దగ్గర అలాంటి వివక్ష లేదని చెప్పుకుంది. ఫిర్యాదు చేసిన దళితుడిని పక్కన పెట్టింది. ఈ వార్త వెల్లడికాగానే అమెరికాలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న 'ఈక్వాలిటీ లాబ్స్'కు... ఫేస్‌బుక్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబిఎం వంటి కంపెనీలలో కూడా అలాంటి పరిస్థితి ఉందంటూ అనేక ఫిర్యాదులు అందాయి. ఒత్తిడి పెరగటంతో సిస్కో సంస్థ జరిపిన విచారణలో వివక్ష నిజమే అని తేలింది. అమెరికాలో ఉన్న చట్టాల ప్రకారం కులం, తెగలకు సంబంధించి ఎలాంటి రక్షణ చట్టాల్లో లేనందున ఈ కేసును కొట్టివేయాలని కోర్టును కోరింది. ఈ కేసులో ఒక పక్షంగా చేరిన ఒక హిందూత్వ సంస్థ హిందూయిజానికి వివక్షకు సంబంధం లేదంటూ వాదనలు చేస్తున్నది. ఈ కేసు ఇంకా విచారణలో ఉంది. తాజాగా సియాటిల్ నగరపాలక సంస్థ చేసిన నిర్ణయం ఈ కేసును ఎలా ప్రభావితం చేస్తుందో చూడాల్సి ఉంది. సిలికాన్ వ్యాలీలో "అగ్రహార వ్యాలీలు" ఉన్నాయని 'ఈక్వాలిటీ లాబ్స్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తనిమొళి సౌందరరాజన్ చెప్పారు (మన దేశంలో అగ్రహారాలు వివక్షకు ప్రతిరూపాలుగా ఉన్నందున ఆమె అలా వర్ణించారు. ఇప్పుడు అగ్రహారాలు లేని చోట్ల కూడా వివక్ష పాటించే వారందరికీ అది వర్తిస్తుంది). అమెరికాలోని స్వామి నారాయణ సంస్థ న్యూజెర్సీలో దేవాలయ నిర్మాణం కోసం రెండు వందల మంది బలహీన వర్గాలకు చెందిన వారిని అక్కడికి తీసుకుపోయి గంటకు కేవలం 1.2 డాలర్లు మాత్రమే ఇస్తూ సంవత్సరాల తరబడి పని చేయిస్తున్నట్లు అక్కడి మీడియా వెల్లడించింది. సిస్కో, ఈ దేవాలయ నిర్మాణంలో వెట్టి కార్మికుల కేసు ఇంకా పరిష్కారం కాలేదు.'ఈక్వాలిటీ లాబ్స్' 2016లో నిర్వహించిన ఒక సర్వేలో దిగువ కులాలుగా పరిగణించబడుతున్న తరగతులకు చెందిన వారిలో 41 శాతం మంది వివక్షకు గురవుతున్నారని చెప్పినట్లు తేలింది. అమెరికా స్కూళ్లు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలలో ఈ సర్వే జరిగింది. పని స్థలాల్లో వివక్షకు గురైనట్లు 67 శాతం చెప్పారు. మొత్తంగా దక్షిణాసియా వారు వివక్షకు గురవుతున్నప్పటికీ వారిలో అగ్రకులాలకు చెందిన వారు నామమాత్రంగా ఉన్నారని సర్వే తెలిపింది. కార్నెగీ సంస్థ 2020లో జరిపిన సర్వేలో అమెరికాలో జన్మించిన వారితో పోలిస్తే వలస వచ్చిన వారిలో ఎక్కువ మంది తమ కుల గుర్తింపును గట్టిగా చెప్పినట్లు తేలిసింది. పదిలో ఎనిమిది మంది తాము అగ్రకుల హిందువులమని చెప్పుకున్నారట. వివక్ష గురించి అడిగిన ప్రశ్నకు అమెరికాలో శ్వేతజాతి వివక్ష అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పని భారత సంతతికి చెందిన వారిలో 73 శాతం మంది చెప్పారు. అయితే భారత్‌లో హిందూత్వ మెజారిటీ వివక్ష ఇక్కడి ప్రజాస్వామ్యానికి ముప్పని వారిలో 53 శాతం మాత్రమే చెప్పారట. అమెరికా, ఇతర దేశాలలో ఉన్న దళితులు తాము ఎదుర్కొంటున్న వివక్ష, అవమానాలకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. సామాజిక మాధ్యమ వేదికలను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు, బాధితులకు ఆసరాగా నిలుస్తున్నారు. అలాంటి వారిలో సెల్వీ రాజన్ ఒకరు. ఆమె ఆర్గనైజ్ పేరుతో కుల వివక్ష వ్యతిరేక శక్తులను సమీకరిస్తున్నారు. ఆమె తలిదండ్రులు కులవివక్షను తప్పించుకొనేందుకు అమెరికా వలస వెళ్లారు. తాము భారత్ నుంచి అమెరికా వచ్చినా అక్కడా కుల ముద్ర వెంటాడుతోందని సెల్వీ ఆవేదన చెందారు. తన అనుభవం గురించి చెబుతూ దళితులు అమెరికాకు రావటం అరుదుగా ఉంటున్న స్థితిలో తనను అగ్రకులస్తురాలిగా భావించారన్నారు. ఒక ఆసియన్‌గా శ్వేతజాతి దురహంకారానికి గురైనట్లు చెప్పారు. తన రూమ్మేట్‌గా ఉన్న ఒక బ్రాహ్మణ యువతి తన వంట పాత్రల్లో మాంసం కాదు కదా గుడ్లు కూడా ఉడికించటానికి వీల్లేదని చెప్పినట్లు వెల్లడించారు. అమెరికాలో కూడా కులాన్ని పాటిస్తున్నందున ఇతరుల మాదిరే తోటి భారతీయుల ముందు కులాన్ని దాచుకోవాల్సి వచ్చిందన్నారు.

# అగ్ర కులాల చేతిలో సమస్త సంపదా!

భారతదేశంలో సాంఘిక అసమానతలు తగ్గాలంటే కుల గణనతో పాటు కుల సంపద గణన కూడా జలగాల్సి ఉంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కులగణనకు పూనుకోవడం అందుకు 500 కోట్లు కేటాయించడం సామాజిక పరిణామానికి తప్పక దోహదం చేస్తుంది. మొదటి నుంచీ భారత ప్రభుత్వం ఓ.బి.సి.ల పట్ల, ఎస్సీల పట్ల చాలా నిర్లక్ష్యం వహిస్తూ వచ్చింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శూద్రుల – అతిశూద్రుల సామాజిక న్యాయం కోసం బహుముఖంగా పోరాడుతూ వచ్చాడు. మొదట షెడ్యూల్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్ ట్రైబ్స్‌కు ఉన్న కొలమానాలను భారతదేశ వ్యాప్తంగా క్రోడీకరించింది ఆయనే. జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబు రాజేంద్రప్రసాద్, సావర్కర్ వీళ్ళందరూ భావిస్తూ వచ్చారు. నిజానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, లోహియా వీరిరువురు ఈ కుల గణన విషయంలో గట్టిగా పట్టుపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి.లు అందరూ హిందువులే అనే వాదనలో బ్రాహ్మణవాదం ఉంది అని వీరు పసిగట్టారు. అది ఒక సందర్భంలో ఎస్సీలను హరిజనులు లేదా దేవుని బిడ్డలు అని చెప్పినప్పుడు అంబేద్కర్ అంటరాని వారు దేవుని బిడ్డలు అయితే మరి మిగిలిన వారందరూ దెయ్యం బిడ్డలా అని ప్రశ్నించాడు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఇప్పటికైనా భారతదేశాన్ని మనం మార్చుకోవాలి. సామాజిక న్యాయాన్ని పాలనలో తీసుకురావాలంటే తప్పకుండ ఆ కులగణన జరగాలి. అందరికీ భూమి హక్కు వచ్చినప్పుడే సమానత చేకూరుతుంది. వ్యవసాయం ప్రభుత్వ పరిశ్రమగా ఉండాలి. ప్రభుత్వాధీనంలోకి దేశంలోని భూమిని తీసుకురావాలి. అప్పుడే భూస్వామి, భూమిలేని పేద వ్యవసాయ కూలీ, కౌలుదారుడు అనే భేధాలు తొలగిపోతాయన్నాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. అయినా హిందూ మత భావన జాతి వ్యతిరిక్తతమైనదని ఆయన ప్రకటించాడు. సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడలేదు అని ప్రకటించాడు. దేన్నైనా అమ్ముకోండి గానీ ఆత్మాభిమానాన్ని మాత్రం అమ్ముకోవద్దని శూద్రులకు అతిశూద్రులకు చాటి చెప్పాడు. నిజానికి బీహార్ బౌద్ధ భూమి. అక్కడ బి.సి.లుగా చెప్పబడుతున్న అనేక కులాల వారు కొన్ని శతాబ్దాలు బౌద్ధులే. భారతదేశంలో వున్న శిల్పాలన్నీ దళితులు, బౌద్ధులు చెక్కారు. నిజానికి భారతదేశంలో దళితులు, బహుజనులు కొన్ని శతాబ్దాలు బౌద్ధంలోనే వున్నారు. పైగా వారు బౌద్ధ కవులుగా, బౌద్ధ తాత్వికులుగా, బౌద్ధ శిల్పులుగా, బౌద్ధ భిక్షువులుగా జీవించారు. బి.సి.లు హిందువులుగా మారింది క్రీ.శ. 6వ శతాబ్ధం తరువాతే. క్రీ.శ. 6వ శతాబ్ధం ప్రాంతంలో భాగవతాన్ని సృష్టించారు. అందులో కృష్ణుని పాత్ర సృష్టించారు. కృష్ణుడు యాదవుడని బహు భార్యత్వాన్ని ఆయనకి ఆపాదించారు. భగవద్గీతను కూడా ఆయన చేత చెప్పించారు. అప్పటి నుండే యాదవులు హిందువులుగా మారడం ప్రారంభించారు. భగవద్గీత బుద్ధుని పరిణామవాదానికి ప్రకృతివాదానికి భిన్నంగా చెప్పబడింది. బుద్ధుడు ఏదీ నిత్యం కాదని, మిశ్రతమైనదేది శాశ్వతం కాదని చెప్పాడు. ఆ అంశాన్ని వివరిస్తూ అంబేద్కర్ దీనికి అసంగుని వివరణ ఇలా యిచ్చారు. "ఒక దాని ఆధారంగా మరొకటి ఏర్పడిన మిశ్రమంలో ఏ ఒక్కటి స్వయం శక్తి కలిగి వుండజాలదు. మిశ్రమం విడిపోయినప్పుడు అందలి ధాతువులు నహితం నాశనమైపోవడం అనివార్యమౌతుందని, "మన్ను, నీరు, నిప్పు, వాయువుల మిశ్రమమే జీవి. ఈ నాలుగు ధాతువులు విడిపోయినప్పుడు జీవి విగతమౌతుందని, దానినే మిశ్రమ పదార్థ అనిత్యతత్వం అంటారని "ఒక వ్యక్తి శాశ్వతమెలా అవుతాడన్నది" ఈ శాస్త్రం వివరిస్తుందని అంబేద్కర్ శాస్త్రీయంగా క్రోడీకరించాడు. నిజానికి యాదవులు వ్యవసాయకులం గొర్రెల కాపరులుగా వున్నారు. భగవద్గీత వచ్చాక వారిలో భూస్వామ్య ఆధిపత్యం వచ్చింది. బౌద్ధ భావం తగ్గింది. నిజానికి కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి వారంతా శాతవాహనులుగా, రజకులుగా, నాయీ బ్రాహ్మణులుగా తమనుతాము ఆర్యీకరించుకోవడానికి, బ్రాహ్మణీకరించుకోవడానికి, భాగవత, రామాయణ,



భారతాల కథలు బుర్రలకు ఎక్కించుకొన్నాకే బి.సి. కులాలు హిందువులుగా మారారు. నిజానికి సామాజిక సాంస్కృతిక మొదటి విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే. పూలే జీవితం నుండి ఈనాటి యస్.సి, యస్.టి., బి.సి.లు నేర్చుకోవల్సింది ఎంతో వుంది. ఆయన తండ్రి పునాలో పీష్వాలకు పూలమాలలు కట్టి అమ్ముతుండేవారు. ఈ వృత్తి నుంచే వీరికి 'పూలేలు' అనే పేరు వచ్చింది. ప్రాథమిక విద్య పూర్తయిన తర్వాత మరలా తండ్రికి వృత్తిలో సహకరించవలసి వచ్చింది. 1841 సం॥లో ఆయన తన చదువు మరలా ప్రారంభించాడు. పూనాలో స్కాటిష్ మిషన్స్ హైస్కూలులో చదివాడు. థామస్ పైన్ రాసిన "ది రైట్స్ ఆఫ్ మ్యాన్" ఆయన జీవితంలో గొప్ప మార్పుకు మూలమైంది. మానవులు తాము కోల్పోయిన హక్కుల కోసం పోరాటం చేయడం ద్వారానే తమను తాము విముక్తి చేసుకోగలరని ఆయన భావించారు. ఇక ఆ తరువాత ఆయన పోరాటం ఆగలేదు. అస్పృశ్యులుగా పేర్కొనబడిన దళితులు మొదటి నుండి హిందూ సమాజంపై ఏదో ఒక రూపంలో తిరగబడుతూనే వున్నారు. శూద్రుల్లో ఒక భాగంగా వున్న బి.సి.లు మాత్రం హిందూ సామాజిక బానిసత్వాన్ని అంగీకరించి భావజాల రంగంలో ప్రధానంగా బానిసలుగా వున్నారు. దీన్ని తిప్పికొట్టారు. జ్యోతిరావు పూలే. బి.సి.లు హిందువులు కాదని నొక్కి చెప్పాడు. ఇకపోతే నితీష్ కుమార్ లోహియా వాది. అత్యంత సీనియర్‌గా వున్న బీహార్ ముఖ్యమంత్రి మండల్ కమిషన్ రిపోర్టు అనుసరణను వ్యతిరేకించి జనతా పార్టీ నుండి జన సంఘ్ భారతీయ జనతాపార్టీ బి.సి.రిజర్వేషన్లకు, ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లకు వ్యతిరేకమైన మనువాద పార్టీ అని తెలుసు. ఈ రోజు కుల గణనకు శ్రీకారం చుట్టడం ఒక సామాజిక రాజకీయమైన మార్పుకు దోహదం చేస్తుందనక తప్పదు. ఇకపోతే యాదవులు బీహార్‌లో భూస్వామ్య కులం భారతదేశంలో బ్రాహ్మణులకు అధికారంలో పెద్ద వాటా వుంది. వైశ్యులు అన్ని కులాల కంటే ధనవంతులు, క్షత్రియులు భూస్వామ్య పెట్టుబడిదారులుగా రూపొందారు. ఇక అన్ని రాష్ట్రాల్లో భూమిగల కులాలు రాజ్యాధికారంలో వున్నాయి. వీరి జనాభా తగ్గిపోతుంది. దళిత బహుజన మైనార్టీల జనాభా పెరుగుతుంది. పై నాలుగు వర్ణాలకు సంపద పెరుగుతోంది. భూమి ఆధిపత్యంలో ఆయా రాష్ట్రాల్లో ఆధిపత్య కులాలు ఏర్పడ్డాయి. మన రాష్ట్రాలు కమ్మ, రెడ్డి, రాజు వంటి కులాలు భూస్వామ్య కులాలు రాజ్యాధికారంలో వున్నాయి. వారి సంఖ్య ఆయా జిల్లాల్లోనే వుంది. వారు మొత్తం రాష్ట్రాన్ని పాలించగలుగుతున్నారు. ఆయా రాష్ట్రాల్లో ఆధిపత్య కులాలు కొన్ని జిల్లాలకే పరిమితమై వున్నాయి. ఆయా కులాలకు బంగారం, వెండి, భూమి ఇతర సంపద పెద్ద ఎత్తున పోగు చేయబడింది. కూలినాలీ చేసుకొనే వారికి 40 కోట్ల మందికి ఇళ్లే లేవు. ఆధిపత్య కులాల సంపద తేలితేనే సమ సమాజ రూప కల్పనకు ప్రణాళిక రూపొందించుకుని భూమి పంచడానికి ఇతర సంపద పంచడానికి ఆధిపత్య కులాలు సిద్ధంగా లేకపోగా నామమాత్రపు రిజర్వేషన్లకు ఈర్ష్య పడుతున్నారు. బీహార్ జనాభా పన్నెండు కోట్ల డెబ్భై లక్షల మంది. 38 జిల్లాల్లో రెండు యాభై ఎనిమిది లక్షల కుటుంబాలుగా జీవిస్తున్నార. 16% ఎస్సీలు, 48% ఓబిసీలు, 17% ముస్లీమ్‌లు, 1.28% ఎస్టీలు జీవిస్తున్నారు. ఇప్పుడు కులాల శాతాలు కూడా బయటకు వస్తాయి. అయితే బీహార్‌లో స్త్రీల పరిస్థితి ఎందుకు ధారుణంగా వుంది? ఎందుకు వారు నిరక్ష్యరాస్యులుగా వున్నారు. దళితులపై అక్కడ నిరంతరం దాడులు ఎందుకు జరుగుతున్నాయి. భారతదేశంలో 1871 లోనే బ్రిటీష్ ప్రభుత్వం ఎందుకు కుల గణన చేపట్టారు. అసలు ఇంగ్లీషు వాళ్ళకు భారతదేశం అర్థం అయ్యిందా? వర్ణాలుగా, కులాలుగా, అస్పృశ్యులుగా వున్న భారతీయ పాలకులు కావాలంటే వీరికి ఆర్థిక సామాజిక, సాంస్కృతిక, రాజకీయ స్పృహ కావాల్సివుంది. ఈ కుల గణనకు శూద్రులకు, అతి శూద్రులకు సామాజిక స్పృహ వస్తుందని మహాత్మాపూలే నడిపిన సత్యశోధక్ సమాజ్ పేర్కొంది. భారతదేశంలో బి.సి.లు, ఎస్సీలు, ముస్లీమ్‌లు అణగద్రొక్కబడడానికి కారణం ఆర్.ఎస్.ఎస్. హిందూ భావజాలం అని చెప్పక తప్పదు. డా॥ బి.ఆర్.అంబేద్కర్ చాతుర్వర్ణ వ్యవస్తే తప్పు అని చాతుర్వర్ణ వ్యవస్థను రక్షించాలంటే శూద్రులు అతిశూద్రుల్ని అణగద్రొక్కడమే వారి మార్గంగా చెప్పుకొన్నారని దీనికి వారు రాముని చర్యలను ఉదాహరణగా చూపిస్తారని చెప్పాడు. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఈ విషయాన్ని తన కుల నిర్మూలనలో లోతైన చర్చ చేశారు. రాముడు శంభుకుడిని వధించిన ఉదంతం బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు శూద్రుల పట్లనున్న ద్వేష భావాన్ని తెలియజేస్తుందని ఆయన స్పష్టంగా చెప్పారు. తమకుల నిర్మూలన గ్రంథంలో ఈ విషయం మీద చర్చిస్తూ...."చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పాటు విషయంలో మరో ఇబ్బంది వుంది. చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పడిందే అనుకొందాం. ఏర్పడిన తరవాత దానిని నిర్వహించడం ఎలా? ఈ చాతుర్వర్ణాలను ఖచ్చితంగా అమలుపరచాలంటే దానికోసం ఆ ప్రక్కనే ఒక నేర విచారణ శాఖను కూడా ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది. మానవుల్ని నాలుగు వర్ణాలుగా విభజించడం అంటే అది మానవ స్వభావానికే విరుద్ధం కనుక, వర్ణ సాంకర్యం తప్పదు. కనుక, అందుకోసం ఒక శిక్షాస్మృతి లేకపోతే, చాతుర్వర్ణ పద్ధతి ఎక్కడికక్కడే కూలిపోక తప్పదు. చాతుర్వర్ణ పద్ధతుల్లో స్వభావసిద్ధమైన మంచి ఏమీ లేదు. పైగా, అది మానవ స్వభావానికి విరుద్ధం. అందువల్ల ఆ స్వశక్తి మీద నిలవడం సాధ్యం కాదు. కాగా చట్టం ద్వారా దానిని అమలు పరచవలసి వుంది. శాసనమూ, శిక్షా లేకుండా, చాతుర్వర్ణ వ్యవస్థ బ్రతకజాలదన్న సత్యం, రామాయణంలోని శంబుక వధ ఉదంతం నిరూపించింది. కొంతమంది ఈ విషయంలో రాముణ్ణి నిందిస్తారు. రాముడు తనకు తానే నిస్కారణంగా శంబుకుడ్ని చంపాడని వారి ఉద్దేశ్యం. శంబుక వధ విషయంలో రాముణ్ణి నిందించడం పరిస్థితిని పూర్తిగా అపార్థం చేసుకోవడమే. రామరాజ్యం చాతుర్వర్ణ వ్యవస్థను కాపాడవలసి వుంది. శంభుకుడు శూద్రుడు అతడు తన వర్ణ ధర్మాన్ని విడిచిపెట్టి బ్రాహ్మణుడు కావాలని ప్రయత్నించాడు. అది వర్ణ సాంకర్యమే కనుక, శిక్షా పాత్రమే కనుక, అతనిని చంపడం రాముడికి తప్పదు. అలా శంబుకుడ్ని చంపటానికి కారణం అది. ఈ ఉదంతం వల్ల మనకు తెలుస్తున్నదేమిటంటే చాతుర్వర్ణ వ్యవస్థ అమలు జరిపి, దానిని సక్రమంగా నిర్వహించాలంటే సాధారణ శిక్షలేకాదు, మరణశిక్షలు కూడా అవసరం అవుతాయి. అందుకే రాముడు మరణ శిక్షకంటే తక్కువ శిక్షను విధించలేకపోయాడు. అందుకే వేదం చదివిన శూద్రుడి నాలుక కొయ్యాలి, వేదం విన్న శూద్రుడి చెవిలో సీసం కరిగించిపోయాలి. మొదలైన కఠినమైన శిక్షలను మనుస్మృతి విధించింది. కాగా, చాతుర్వర్ణ వ్యవస్థను అమలులో పెడతామని చెప్పుతున్న వాళ్ళు ఇరవయ్యో శతాబ్దంలో ఆధునిక సమాజంలోని మానవులకు ఖచ్చితంగా నాలుగు భాగాలుగా విభజించగలమనీ, మనుస్మృతి చెప్పిన శిక్షలను అమలు పరచగలమనీ హామీ ఇవ్వవలని వుంటుంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్ బి.జె.పి. ఆంతర్యాన్ని కనిపెట్టారు. రాముడు శంబుకున్ని చంపాడు కాబట్టి అన్ని విశ్వవిద్యాలయాల్లో శూద్ర అతిశూద్ర మైనార్టీల రీత్యా వ్యవస్థ మీద దాడులు జరుగుతున్నాయి. మేమే చదువుకోవాలి, ఇంకొకరు చదువుకోకూడదు. మాకే భూములుండాలి, మరొకరికి భూములుండకూడదు మాకే బంగారం వుండాలి, వేరే వారికి వుండకూడదు, మాకే రాజ్యాధిపత్యం వుండాలి, వేరే వారికి రాజ్యాధిపత్యం వుండకూడదు అనే ఈ భావాల మనువాద భావాలు ఇవి ఏ కులం వారికి వున్నా అవి రాజ్యాంగ విరుద్ధమైనవి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా జీవిస్తున్న అగ్రవర్ణ ఆధిపత్య బ్రాహ్మణవాదులు నిషేధిత సంస్థల నుండి ఆవిర్భవించినవారే. వారెప్పుడూ రాజ్యాంగానికి బాధ్యులుగా లేరు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే మార్గంలో వారు నడుస్తున్నారు. వారికి మాట్లాడే స్వేచ్చను రాజ్యాంగం ఇచ్చిందని వారికి తెలియదు. అందుకే డా॥బి.ఆర్.అంబేద్కర్, లోహియా, మహాత్మాపూలే, పెరియార్ రామస్వామి నాయకర్ బుద్ధుని మార్గంలో నడిచారు. ఇప్పుడు మనం బౌద్ధ భారతాన్ని నిర్మించుకోవాలి. బి.సి., ఎస్.సి., ఎస్.టి. మైనార్టీలు ఉత్పత్తి శక్తులు వారిని పేదరికంలో వుంచి, వారిని దుఃఖంలో వుంచి ఎవరైనా రాజ్యాంగేతరులుగా పరిపాలించాలని అనుకుంటే అది వట్టి భ్రమే. రాజ్యాంగంలోని 15వ ఆర్టికల్ ఈ విధంగా చెబుతుంది. కుల, మత, లింగ, పుట్టిన ప్రదేశం కారణాలుగా వివక్షతకు తావులేదు. 1) కేవలం మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం లేక వాటిలో కొన్నింటి ప్రాతిపదికపై ఏ వ్యక్తినీ ప్రభుత్వం వివక్షతకు గురి చేయరాదు. 2) కేవలం, మతం, జాతి, కులం, లింగం పుట్టిన ప్రదేశం లేక వాటిలో కొన్నింటి ప్రాతిపదికపై పౌరులెవరికీ ఈ క్రింది హక్కులను నిరాకరించటం, నియంత్రించటం, అర్హత లేకుండా చేయడం గాని చేయరాదు. భారతదేశ పునర్నిర్మాణానికి భారత రాజ్యాంగమే గీటురాయి. మతతత్వవాదులు తప్పక ఓడిపోతారు. ఒక మతం భారతదేశాన్ని ఎప్పటికీ పరిపాలించలేదు. ఒక కులం భారతదేశాన్ని ఎప్పటికీ పరిపాలించలేదు. భారతదేశం అంతర్గతంగా తీవ్రమైన సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక విద్యాపరమైన మార్పుకు గురవుతూ వస్తుంది. దళిత బహుజన మైనార్టీలు లౌకికవాదులు ఏకమై సమ సమాజ నిర్మాణానికి పోరాడాల్సిన యుగమిది. ఈ యుగం అంబేద్కర్, పూలేలది. కులగణనే కాదు కుల సంపద గణన కూడా జరగాల్సిందే. భారతదేశంలో ప్రజలందరు సమానంగా బ్రతికే రోజు కోసం పోరాడాల్సిందే. అదే అంబేద్కర్, పూలే మార్గం.

**డాక్టర్. కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నేత**
**9849741695**

## కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంపుదలపై బాపట్ల పాత బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షుడు దోనెపూడి.దేవ రాజు మరియు జిల్లా మైనారిటీ అధ్యక్షులు పఠాన్ రాజేష్ మాట్లాడుతు పేద,మధ్య తరగతి కుటుంబాలపై పెను భారం మోపేలా నిత్యావసరాలలో భాగమైనటువంటి గ్యాస్ దరలను పెంచి ఉన్నత వర్గాల మేలు కోసం విమానం ఇందనం ధర 4 తగ్గించి మరోసారి కేంద్ర ప్రభుత్వం ఉన్నత వర్గాల మేలుకోరే ప్రభుత్వం అని నిరూపించుకుందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కట్టుకోని ప్రజల పెన్షన్లు మంజూరు చేయకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే వైఖరిని పేద ప్రజల పట్ల కలిగి ఉన్నాయని వ్యక్తమవుతోందని అన్నారు. రాహుల్ గాంధీ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ ధర 500 కే ఇస్తామని ప్రకటించడం హర్షనీయమని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల అధ్యక్షులు శంకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు రేణుక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీఆర్ కుమార్,జగదీష్ శర్మ,నక్కల.రాంబాబు,శీలం.సాగర్, కట్టా.లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతనం కేసులో నిందితుడ్ని అరెస్ట్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 2: రూ.3,20,000విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం. వెదుళ్ళపల్లి పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించిన బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల రెడ్డి కాక రాజేంద్రప్రసాద్, తండ్రి రామకృష్ణ, వయసు 62 సంవత్సరాలు, కులం కమ్మ, మురుకొండపాడు గ్రామం, బాపట్ల మండలం, బాపట్ల జిల్లా.చల్లా విజయ్, తండ్రి యోనా, వయసు 49 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల, మురుకొండపాడు గ్రామం, బాపట్ల మండలం బాపట్ల జిల్లా.రికవరీ చేసిన ప్రాపర్టీ రూ.3,20,000/- విలువగలమూడు బంగారపు గాజులు, ఒక బంగారపు నాన్తాడు షుమారు 8-1/2 సవర్లఫిర్యాది అయిన కాక.రాజేంద్రప్రసాద్ గారి తండ్రి సంవత్సరీకం సందర్భంగా తన ఇంటిని శుభ్రం చేయు నిమిత్తం మురుకొండపాడు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన చల్లా విజయ్ అనే అతన్ని ది.27.02.2023 వ తేది ఉదయం పనికి నియమించుకున్నారు. ఫిర్యాది తల్లి ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో స్నానానికి వెళుతూ తన బంగారు వస్తువులను మంచం పరుపు కింద పెట్టి, స్నానం చేసి వచ్చి చూసేసరికి అక్కడ బంగారపు వస్తువులు కనబడకపోవడంతో సదరు విషయం ఫిర్యాదుకి చెప్పినది. ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు ది.28.02.2023 న వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినారు. జిల్లా యస్.పి వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బాపట్ల డి.యస్.పి ఏ.శ్రీనివాసరావు సూచనలతో వెదుళ్ళపల్లి ఎస్ఐ నాగ శ్రీను పిర్యాది ఇంటిని శుభ్రం చేయు నిమిత్తం పనికి తీసుకు వచ్చిన వ్యక్తి అయిన ముద్దాయి చల్లా విజయ్ ని అదుపులోకి తీసుకొని విచారించగా సదరు బంగారపు వస్తువులను అతడే దొంగిలించినట్లు అంగీకరించి అతడి వద్ద నుంచి మూడు బంగారపు గాజులు ఒక బంగారపు నాన్తాడు మొత్తం 8 సవర్ల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొన్నారు. వాటి విలువ సుమారు రూ.3,20,000 చల్లా విజయ్ ని ది.01.03.2023 తేది మధ్యాహ్నం 3.30 గంటలకు అరెస్టు చేసి ఈ రోజు కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది. కేసు నమోదు అయిన ఒక్క రోజులోనే కేసుని ఛేదించిన వెదుళ్ళపల్లి ఎస్ఐ నాగ శ్రీను గారిని, వారి సిబ్బంది ఏ.నరసింహమూర్తి, షరీఫ్ లను బాపట్ల జిల్లా యస్.పి గారు అభినందించినారు.

## అంతర్జాతీయ శిక్షణకు ఎంపికైన వ్యవసాయ కళాశాల విద్యార్థినులు



బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి.శ్రీనివాస రావు

బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 2: బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు తైవాన్ దేశంలోని ప్రపంచ కూరగాయల కేంద్రంలో శిక్షణకు ఎంపికయ్యారని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. వి.శ్రీనివాస రావు అన్నారు. ఎంపికైన విద్యార్థినుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐ.డి.పి. (ఎన్.ఏ.హెచ్.ఏ.పి) లో భాగంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన బి.యస్సీ. చివరి సంవత్సరం విద్యార్థినులైన ఐ.రమా సాయి మంజూష, పి.స్పందన, టి.వైష్ణవి, జి.యామిని దేవి ఎంపికయ్యారన్నారు. వీరు విత్తన సాంకేతికత, మొక్కల రక్షణ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలపై సమీక్ష మొదలగు అంశాలపై శిక్షణ పొందుతారన్నారు. ఈ నెల 8 వ తేదీ నుండి ఏప్రిల్ 30 వ తేదీ వరకు ఈ శిక్షణ ఉంటుందని వివరించారు. మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఈ అంతర్జాతీయ శిక్షణకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. కె.చంద్రశేఖర్, డా.వి. సీతారాంబాబు, డా.బి.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలు తో పేదలందరికీ ఇల్లు: కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం ఫిబ్రవరి02 ప్రజాపాలన ప్రతినిధి. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇల్లు గ్రామ వార్డు సచివాలయ, రైతు భరోసా కేంద్ర మరియు వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి స్టేజ్ కన్వర్షన్ ద్వారా పూర్తి చేస్తూ నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టర్ రెట్ లోగురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గృహ నిర్మాణాలు ఇళ్ల స్థల పట్టాల పంపిణీ, రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ వ్యవ సాయ, ఉద్యాన పశుసంవర్ధనం, డైయిరీ డెవలప్మెంట్, జగనన్న పాల వెల్లువ కార్యక్రమాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల ఆశించిన స్థాయిలో పురోగతిని సాధించాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలపై నిరంతరాయంగా ఫోకస్ పెట్టాలని ఉగాదినాటి లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. స్టేజ్ కన్వర్షన్ ద్వారా గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. పక్షం రోజులకు ఒక సారి గృహ నిర్మాణాలు పురోగతిపై శాఖా పరంగా సమీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. 90 రోజులలో నివేశన స్థలాల పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు. గృహ నిర్మాణాలకు సిమెంట్ సరఫరా నిధులు విడుదల చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు .కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూడా నిధులు సమకూర్చడం జరుగుతుందన్నారు. రీ సర్వే సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్, 13 నోటిఫికేషన్ జారీ,9(2),10(2) నోటీసులు జారీ చెక్ పాయింట్లు గుర్తింపు డ్రోన్ ఫ్లయింగ్ రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ, అంశాలపై సమీక్షించి రీ సర్వే ని మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువు నాటికి అన్ని ప్రక్రియలు పూర్తి చేసి హక్కుపత్రాలు పంపిణీకి చర్యలు గైకొనాలన్నారు. పూర్తి పారదర్శకతతో భూ రికార్డులను సిద్ధం చేసి గ్రామ వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ల కొరకు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించి ఈ క్రాప్, ఈ కేవైసీ అంశాలలో ప్రత్యేక దృష్టి సారించి, ఆర్డిఓ ,తాసిల్దార్ స్థాయిలలో సూపర్వైజర్ చెక్కులు నిర్వహించి కచ్చితత్వంతో కూడిన జాబితా రూపొందించాలని సూచించారు. వైయస్సార్ యంత్ర సేవకు సంబంధించి రైతు వారి గ్రూపులు ఎంపిక, బ్యాంక్ ఖాతాలు ప్రారంభించడం ప్రక్రియలు వేగవంతం చేయాలన్నారు. వైయస్సార్ చేయూత ద్వారా పాడిపశువుల గ్రౌండ్ చేస్తూ జగనన్న పాల వెల్లువ కార్యక్రమం అమలు దిశగా చర్యలు చేపట్టాలని ఉద్యాన పంటల సాగులో మైక్రో ఇరిగేషన్ డ్రిప్ ఇరిగేషన్ విధానా లతో రైతాంగాన్ని ప్రోత్సహించి రాయితీతో ఆ యొక్క వసతులను కల్పించాలన్నారు. స్వామిత్వ గ్రామకంఠం సర్వే జగనన్న స్వచ్ఛ సంకల్పం అమృత్ సరోవర్, ఉపాధి హామీ పథకం ద్వారా వేతన కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించే విధంగా ఎప్పటికప్పుడు ఎఫ్ టి ఓ లు జనరేట్ చేయాలన్నా రు. అమృత్ సరోవర్ ద్వారా చెరువుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఉచిత డస్ట్ బిన్లు పంపిణీ, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణాలు వేగవంతం చేసి ఆయా వసతులు కల్పిస్తూ మోడల్ విలేజిలుగా గ్రామాలు రూపాంతరం చెందేందుకై ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు సిపిఓ వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ సూపరి%శీ%టెండెంట్ ఇంజనీర్లు చంటిబాబు, కృష్ణారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కే నాగేశ్వర రావు , జిల్లా ఉద్యానఅధికారి ఎన్ మల్లికార్జునరావు, జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి ఎం బాబురావు, డ్వామా పిడి ఎస్ మధుసూదన్ మున్సిపల్ కమిషనర్ విఐపి నాయుడు, ఏడి సర్వే గోపాలకృష్ణ పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఏ జైపాల్ వివిధ శాఖలు పాల్గొన్నారు.

# ఉద్యోగ సమస్యలపై పోరాటమే ఏకైక మార్గం..

### ఉద్యోగ సంఘాల నాయకులు జే. ఏ. సి. అమరావతీ కోశాధికారి మురళి కృష్ణ నాయుడు



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన మార్చి 3. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల సాధనకు పోరాటమే ఏకైక మార్గం అని ఉద్యోగుల సమస్యలపై ఉద్యమించే సమయం ఆసన్నం అయిందని జే.ఏ. సి.అమరావతి కోశాధికారి మురళి కృష్ణ నాయుడు మీడియా తో అన్నారు. స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఉద్యోగ సంఘాల నాయకులు గురువార ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పోరాటం ద్వారానే ప్రభుత్వానికి మా సమస్యలు తెలియజేసి సాధించు కుంటాం అని మురళి కృష్ణ నాయుడు అన్నారు. ఏ.పి.జే. ఏ సి రాష్ట్ర నాయకత్వం చేపట్టిన కార్యాచరణలో భాగంగా కృష్ణా జిల్లా ఏ.పి.జే. ఏ. సి. అమరావతీ అన్ని శాఖల ఉద్యోగులు తో స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపం లో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తోందని అన్నారు. ఉద్యోగ , ఉపాధ్యాయ పెన్షనర్ లకు 2018 జూలై నుండి డి.ఏ. బకాయిలు చెల్లించలేదని, నెల వారీ జీతాలను కూడా ప్రభుత్వం 1 వ తేదీ చెల్లించక పోవడం వల్ల యావన్మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాము అధికారం లోకి వచ్చిన వారంలో సి.పి.ఎస్. రద్దు చేస్తాం అని జగన్ ప్రభుత్వం మాట ఇచ్చి మడం తప్పడం భావ్యమా అని ప్రశ్నించారు. పి.అర్.సి . లో కూడా ఐ.అర్.27 శాతం ఇచ్చి ఫిట్ మెంట్ 23 శాతానికి పరిమితం చేయడం దారుణమని అన్నారు. పెండింగ్ లో ఉన్న డి.ఏ. లను, డి.ఏ. బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీత భత్యాలు పెరగకపోగా సకాలంలో అందక ఉద్యోగులు తీవ్ర మనోవేదన కు గురి అవుతున్నారని అన్నారు. 2023 ఫిబ్రవరి 13 న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి మెమొరాండం సమర్పించినా ప్రభుత్వం నుండి ఏ మాత్రం స్పందన లేదన్నారు. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల అవస్థలు వర్ణనాతీతం అని మురళీ కృష్ణ నాయుడు అన్నారు.ఏ ఒక్క సమస్య ఇంత వరకు పరిష్కారం కాకపోవడం , ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉండడం వల్ల తీవ్ర అవస్థలు పడుతున్నామని అన్నారు. ఎంప్లాయ్ హెల్త్ కార్డ్ కి కూడా విలువ లేకుండా పోయిందని అన్నారు. అందువల్ల ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల సాధనకు పోరాటం ఒక్కటే మార్గం అని భావించి యావన్మంది ఉద్యోగులు సమైక్య పోరాటం నిర్వహిస్తున్నాం అన్నారు. దశల వారీగా కార్య చరణ ప్రకారం సమస్యల సాధనకై పోరాడి , అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ నెలలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. జే.ఏ.సి.ప్రకటించిన కార్యాచరణ ప్రకారం ఉద్యోగులు ఐక్యతగా తమకు న్యాయంగా రావాల్సిన డి.ఏ. బకాయిలు ,పి.అర్.సి. బకాయిలు, సరెండర్ లీవ్, పి.ఎఫ్. తదితర బకాయిలను ప్రభుత్వం వెంటనే ఇప్పించాలని ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జనసేన ఆవిర్భావ సభని విజయవంతం చేద్దాం..: బండ్రెడ్డి రామ కృష్ణ, బండి రామ కృష్ణ...



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన మార్చి 3: జన సేన పార్టీ 10 వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం అని జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ కృష్ణ, బందరు నియోజకవర్గ ఇంఛార్జి బండి రామ కృష్ణ లు అన్నారు. పవన్ కళ్యాణ్ ఈ నెల 14 న మచిలీపట్నం లో జన సేన పార్టీ 10 వ ఆవిర్భావ సభ నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని, జిల్లా జన సేన అధ్యక్షులు బండ్రెడ్డి రామ కృష్ణ, బందరు నియోజక వర్గ జన సేన పార్టీ ఇన్ ఛార్జ్ బండి రామ కృష్ణ లు గురువారం మీడియా సమావేశం లో తెలియ జేశారు. అంగరంగ వైభవంగా జన సేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పవన్ కళ్యాణ్ సారథ్యంలో నిర్వహిస్తుండడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి రామ కృష్ణ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతుల జోలికి వెళ్తే వై.సి.పి. కి వినాశన మే అని హెచ్చరించారు. జన సేన పార్టీ రైతుల్ని, పేదలను, బడుగు, బలహీన వర్గాలను, అందరినీ అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని అన్నారు. 34 ఎకరాల సువిశాల స్థలంలో సుల్తాన్ నగరానికి సమీపంలో సుమా కన్వెన్షన్ హాల్ దగ్గర జన సేన పార్టీ 10 వ ఆవిర్భావ సభ ను మార్చి 14 వ తేదీ అంగ రంగ వైభవంగా జన సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సారథ్యం లో నిర్వహిస్తుండడం శుభ పరిణామం అని అన్నారు. ఆవిర్భావ సభా నిర్వాహక ఏర్పాట్లు జన సైనికులు గురువారం నుండి ప్రారంబించడం జరిగిందన్నారు . పవన్ కళ్యాణ్ పాల్గొనే ఈ సభలో వీర మహిళలు రైతులు, జన సైనికులు, యువత ఇలా అందరూ పాల్గొనే విధంగా సభా వేదిక, ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నట్లు బండ్రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షలకు పైగా పాల్గొంటారని ఎవరికి ఏ అసౌకర్యం కలగకుండా జన సైనికులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. మచిలీపట్నం లో ఇంతటి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జన సైనికులకు వరం అని అన్నారు. బండి రామ కృష్ణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పాల్గొనే సభని బందరు లో ఏర్పాటు చేయడం మన అదృష్టం అని ఈ సభ ను దిగ్విజయం చేయాలని అన్నారు. డాక్టర్ బి.అర్ అంబేద్కర్ ఆశయం మేరకు 2024 లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన ప్రజా పాలన అందించాలనే సంకల్పంతో పవన్ కళ్యాణ్ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు తెలుసుకుని అడుగులు వేస్తున్నారని, తన వారాహి ద్వారా బందరు నగరానికి చేరి ఇక్కడి నుండి ప్రచారానికి, సభా నిర్వహణకు శ్రీకారం చుడుతున్నారు అని అన్నారు. ఇది మన అందరి అదృష్టం అని అన్నారు. రాష్ట్రంలో కౌలు రైతులకు తన స్వంత నిధులు 30 కోట్లు అందించి 300 మంది కౌలు రైతులను ఆదుకున్న మనసున్న మారాజు పవన్ కళ్యాణ్ అని అన్నారు. 20 ఎకరాల పార్కింగ్ స్థలంతో, 14 ఎకరాల సభా ప్రాంగణంలో ఈ నెల 14 న పవన్ కళ్యాణ్ పాల్గొనే సభకు యుద్ధ ప్రాతిపదికన సభా నిర్వహణ, పార్కింగ్, తదితర సకల సౌకర్యాల కల్పనలో ఇప్పటి నుండి జన సైనికులు విరామం ఎరుగక యుద్ధ ప్రాతిపదికన పని చేయడం అభినందనీయం అని అన్నారు. 14 వ తేదీ మచిలీపట్నం నూతన శోభ తో అలరారుతుంది అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర దశ , దిశ మార్చి నూతన గమ్యం వైపు చేరుకునేలా జన సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రణాళికలు రూపొందిస్తున్నారు అని అన్నారు. సంకల్పం పట్టుదల, ఆశయం ఉంటే విజయ తీరాలు సునాయాసంగా చేరుకోవచ్చని అన్నారు. జన సేన పార్టీ 10 వ ఆవిర్భావ సభ లో పవన్ కళ్యాణ్ ఇచ్చే సందేశం కోసం జన సైనికులు యావన్మంది అభిమానులు, ఆతృతగా ఎదురు చూస్తున్నారని, ఆ శుభ ఘడియలు కోసం మనం వేచి చూద్దాం అని ఈ సందర్భంగా రామ కృష్ణ అన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ప్రతినిధులు , యక్కల గాంధీ, వంపుగడపల చౌదరి, గల్లా తిమోతి, కార్పొరేటర్ పినిశెట్టి చాయా దేవి, పెద్ద ఎత్తున జన సైనికులు పాల్గొన్నారు.

## జిల్లాలో రీసర్వే, హౌసింగ్ పనులు వేగవంతం !!

### జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్



మచిలీపట్నం కలెక్టరేట్: ప్రజాపాలన మార్చి 2: అన్ని జిల్లాల కలెక్టర్లతో వీసీ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డికృష్ణాజిల్లాల్లో జరుగుతున్న రీసర్వే పనులు, భూసేకరణ, హౌసింగ్ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకుపూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమరావతి నుండి రీ సర్వే, భూసేకరణ, హౌసింగ్, వ్యవసాయ అనుబంధ శాఖలు, గ్రామవార్డు సచివాలయం వ్యవస్థ, ఈ- క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహర్ రెడ్డిసంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ సంబంధిత జిల్లాఅధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డా. జవహర్ రెడ్డి విసి ద్వారా మాట్లాడుతూ.. జాతీయ రహదారులకుభూసేకరణ, గృహ నిర్మాణాలు, భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లనుఆదేశించారు. భూముల రీ సర్వే ప్రక్రియ తర్వాత భూ యజమానులకు జారీచేసే భూ హక్కు పత్రాల్లో ఎలాంటితప్పుల్లేకుండా చూసేందుకు రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. తొలిదశలో సర్వే పూర్తయిన రెండువేలగ్రామాల్లో జారీచేస్తున్న పత్రాల్లో కొన్నిచోట్ల క్లరికల్ తప్పులు దొర్లడంతో వాటిని సరిచేసేందుకు వెళ్ళ్యాండ్లో కొత్తగానాలుగు ఆప్షన్లు ఇచ్చామని తెలిపారు. సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోచేపడుతున్న భుహక్కు భూ రక్ష రీసర్వేలో భాగంగా గ్రౌండ్ వ్యాలిడేషన్, డిఎఆర్ పబ్లిష్ చేయడం హక్కు పత్రాలుఅందజేయడం సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. స్పందన అర్జీలపై సకాలంలో స్పందించి అర్జీదారులకుఅర్థవంతమైన పరిష్కారం చూపాలన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించి రబీ వరి పంటకు ఈ క్రాపింగ్ కు సన్నద్ధంకావాలని అన్నారు. సూపర్ చెక్ ఆన్ లైన్ అందుబాటులోకి వచ్చిందని తాహసిల్దార్లు, ఆర్డీవోలు, అగ్రికల్చర్ అధికారులుతనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా,హౌసింగ్ పీడీ జీ.వీ. సూర్య నారాయణ, రీ సర్వే ఏడి ఎస్. గోపాల్ రాజా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ రాజు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఈ ఎన్నికల్లో ఓటు అడిగి హక్కు ఒక్క వైఎస్ఆర్సీపీకే ఉంది

## శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 2. (ప్రజాపాలన ప్రతినిధి).వచ్చే ఎన్నికలలో ఓటు అడిగే హక్కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఉందని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జమీందారి ఫంక్షన్ హాల్ నందు నరసరావుపేట పట్టణంలోని 18 నుండి 34 వార్డుల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ఇంచార్జిలు, వాలంటీర్లుకు రెండో రోజు శిక్షణ శిబిరంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ ఎన్నికల్లో ఓటు అడిగి హక్కు ఒక్క వైఎస్ఆర్సీపీకే ఉంది, జగనన్న గెలుపు కోసం కలిసికట్టుగా పని చేద్దాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నందున వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు వైఎస్ఆర్ సీపీకే ఉంటుందని గృహసారథులు, కన్వీనర్లు, పార్టీ శ్రేణుల సమావేశంలో గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గడపగడపలో తిరిగి సమయంలో ప్రతి సమస్యను వాలంటీర్లు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కరించాలన్నారు, వారికి పొందుతున్న పథకాలను ప్రతి ఇంటికి మన వివరించే విధంగా చేపట్టాలన్నారు, నరసరావుపేట పట్టణంలో 28వ వార్డులో గడపగడపకు తిరిగే సమయంలో అల్లంశెట్టి పవన్ కుమార్ 20 సంవత్సరాల యువకుడుకు వికలాంగుల పెన్షన్లకు రాసిన వెనువెంటనే ఈ రోజు గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా 5000/- రూపాయలు పెన్షన్ అందించడం జరిగింది, అదేవిధంగా తక్షణమే గోపిరెడ్డి గారి సొంత నిధులతో రెండు చక్రాల ట్రైసైకిల్ కూడా అందించటం జరిగినది..మా ప్రభుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ, అనే తేడా లేని విధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేపట్టటం జరుగుతున్నది. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ, పసుపు కుంకుమ కార్యక్రమం పెట్టి దాచుకో.. దోచుకో.. పంచుకో.. అర్హులు అయిన కుటుంబాలకు సంక్షేమ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి, మీ టిడిపి ఐదుగురు వ్యక్తులతో సంతకాలు పెట్టిన అనంతరం అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా శ్రీకారం చేపట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే చంద్రబాబు ప్రభుత్వం. నరసరావుపేట పట్టణంలోని 01 నుండి 34 వార్డుల గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమం గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గజ్జల బ్రహ్మారెడ్డి గారి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని 34 వార్డుల సచివాలయాల పరిశీలకులు ఎన్ కే ఆంజనేయులు, మద్దిరెడ్డి నరసింహారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మన్ననలు దేవుని ఆశీస్సులతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గెలుపొందుతారని దీమా వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతానికి పైగా అమలు చేసిన ఘనత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ప్రజలను వంచించడంలో పేరు పొందిన చంద్రబాబు నాయుడు ఆయనకు వంత పాడుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రజల్లో వెళ్లి ఓటు అడిగి హక్కు లేదని చెప్పారు. ప్రజా బలం లేని పవన్ కళ్యాణ్ రానున్న ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేసిన ఘోర పరాభావం తప్పదని పేర్కొన్నారు.2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి అధికారులకు వచ్చారని వాటిలో ఒక్క హామీ అయినా నెరవేర్చకపోవడంతో 2019 ఎన్నికల్లో ప్రజల తరిమికొట్టారని పేర్కొన్నారు.ప్రజలు చీత్కరించినా చంద్రబాబుకు ఎటువంటి పశ్చాతాపం లేదన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి- జనసేన కలసి పోటీ చేసిన వైఎస్ఆర్సిపి విజయాన్ని అపడం ఎవరి తరం కాదన్నారు.ప్రజలంతా మనకు మద్దతుగా ఉన్నారని, వారందరినీ సమన్వయం చేయాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లదే అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో ముందుకెళ్లి ప్రజలను వివరించడంతో పాటు లిరాష్ట్ర ప్రభుత్వం పై చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చేస్తున్న కుతంత్రాలు తిప్పి కొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో గజ్జల బ్రహ్మారెడ్డి , షేక్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఖాజావలి , వుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ ,మద్దిరెడ్డి నరసింహారెడ్డి ,ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి , వేముల శివ ,నిడమనూరి సురేంద్ర ,ఎన్ కే ఆంజనేయులు ,మురికిపూడి రాంబాబు ,మనోహర్ ,వికలాంగుల అధ్యక్షులుబీకె కృష్ణమూర్తి ,అచ్చు శివకోటి ,రెహమాన్ , మరియు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## దేశానికి సేవ చేయాలనుకున్న యువతకు ఉద్యోగ అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 2 (ప్రజా పాలన ప్రతినిధి) : భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకున్న యువతకు ఉద్యోగాల అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నట్టు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. కలెక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ హాల్లో గురువారం ఆర్మీ కల్నల్ పునీత్ తో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి "ఆర్మీ అగ్ని వీర్" ఉద్యోగ నియామకాలపై మీడియాతో మాట్లాడారు. భారత సైన్యంలో అగ్ని వీర్ ద్వారా ఉద్యోగ నియామకం పొంది, దేశానికి మరిన్ని సేవలు అందించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భారత ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగ అవకాశాలలో మూడు విభాగాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. భారత్ ప్రభుత్వం కొత్తగా ఆర్మీ రిక్రూట్మెంట్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపారు. 2023, ఫిబ్రవరి నాటికి 17 వయసు నిండి, 21 ఏళ్ల వయసు లోపు వారికి అగ్ని వీర్ ఆర్మీ ఉద్యోగ అవకాశం పొందే విధానాలను జిల్లా కలెక్టర్ వివరించారు. పదో తరగతి విద్యార్హత పూర్తి చేసిన వారికి జనరల్ డ్యూటీ, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన వారికి సాంకేతిక(టెక్నికల్), నర్సింగ్ విభాగాల్లో ఆర్మీ వ్యవస్థ నియామకాలను చేపడుతుందని తెలిపారు. భారతదేశ వ్యాప్తంగా అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యక్రమం చేపడుతుందన్నారు. జిల్లాకు సంబంధించి సుమారుగా 500 కు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో గుంటూరు, చీరాల ప్రాంతాలలో ఆర్మీ రిక్రూట్మెంట్ పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పూర్తిస్థాయి పారదర్శకంగా ఆన్ లైన్ ద్వారా' %జీ×ూ% ' (జాయిన్ ఇండియన్ ఆర్మీ. ఎన్.ఐ.సి. ఇన్ ) పోర్టల్ ద్వారా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారత ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఆర్మీ రిక్రూట్మెంట్ (అగ్ని వీర్) పథకం వివరాలను జిల్లా కలెక్టర్ మీడియాకు వివరించారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ఉద్యోగ నియామకానికి సంబంధించి మార్చి 15 లోపు ఆసక్తి కలిగిన యువత ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు "జాయిన్ ఇండియన్ ఆర్మీ" వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ పరీక్షకు సంబంధించిన వివరాలు పొందు పరచడం జరిగిందన్నారు. అభ్యర్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి ఇండియన్ ఆర్మీ వెబ్ సైట్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారన్నారు. ఆన్ లైన్ సి.ఈ.ఈ కి సంబంధించిన ప్రశ్నల కోసం మొబైల్ నెంబర్ ఆన్ లైన్ కు అందుబాటులో ఉందన్నారు. ఏప్రిల్ 17న వీటికి సంబంధించిన పరీక్ష జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఆర్మీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తు చేసుకొని ఉద్యోగ అవకాశాలనుఈ పొందాలని సూచించారు. వచ్చే ఏడాది ప్రభుత్వం నిర్వహించే ఆర్మీ రిక్రూట్మెంట్ విధానం, పల్నాడు జిల్లా నుంచి అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో ఆర్మీ కల్నల్ పునీత్ ఆర్మీ రిక్రూట్మెంట్ విధానం, రిజిస్ట్రేషన్, ఆన్లైన్ పరీక్ష, ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్, ఉద్యోగ నియామకం, ఉద్యోగంలో చేపట్టాల్సిన విధులు, విధానాలు, ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలు తదితర అంశాలను మీడియాకు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు.

## పశువులు, కోళ్ళ మృత్యు కేళి





నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో ఉన్న పట్టిసీమ కాలువలో, కాలువకు ఇరువైపులా చెత్త కుప్పలు, మాంసపు ముద్దలు, కుళ్ళిన కళేబరాలు ఎక్కడబడితే అక్కడ పడవేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గ్రామనివాసి సీనియర్ సిటిజన్ పోట్ల సుబ్బారావు మాట్లాడుతూ చెత్త పై అనేకసార్లు పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించామని తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోవడంతో పట్టిసీమ కాలువ చుట్టూ, తమ నివాసాలకు సమీపంలో ఉన్న చెత్త కుప్పలు, మాంసపు ముద్దలు, కళేబరాలను వీధి కుక్కలు లాక్కు వచ్చి పడవేయడం వలన 1.50 లక్షల విలువైన కోళ్లు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గంధం వెదజల్లడం వలన ఆవు దూడ మృతి చెందినట్లు తెలిపారు. సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు ఇవ్వడంతో పంచాయితీ అధికారులు పరిశుభ్రం చేస్తామని నమ్మబలికి, తనతో బలవంతంగా ఫిర్యాదు ఉపసంహరిస్తున్నట్లు సంతకం చేయించారని వాపోయారు. స్వచ్ఛభారత్ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి కృషి చేస్తుంటే స్థానిక నేతలు, అధికారులు ఆ లక్ష్యాలను పూర్తిగా నీరు కారుస్తున్నట్లు పేర్కొన్నారు. సంపద సృష్టి కేంద్రం ఉన్నప్పటికీ మొట్టమొదటగా పట్టిసీమ కాలువ వద్ద చెత్త ను పంచాయతీ వారే పోయడం జరిగిందని, అది చూసి మిగిలిన వాళ్లు కూడా కాలువ చుట్టూ చెత్త వెయ్యడంతో అపారమైన నష్టం, అనారోగ్యాలు సంభవించినట్లు తెలియజేశారు. ఎప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు సకాలంలో స్పందించి పట్టిసీమ కాలువ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కోరారు. చెత్తాచెదారం, కుళ్ళిన మాంసం, కళేబరాలు ఎవరూ పడవెయ్యకుండా చూడవలసిన బాధ్యత పంచాయతీ అధికారులదేనని స్పష్టం చేశారు.

బోర్డులకే పరిశుభ్రం పరిమితం:

రెండు మూడు చోట్ల బోర్డులు ఏర్పాటు చేసి గ్రామంలో పరిశుభ్రత సాధించినట్లు పంచాయతీ అధికారులు చెప్పడం దారుణం. గ్రీన్ అంబాసిడర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సహకారంతో పట్టిసీమ కాలువ పరిశుభ్రం తో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సీనియర్ సిటిజన్ పోట్ల సుబ్బారావు సూచిస్తున్నారు. పరిశుభ్రత బోర్డులకు పరిమితం కారాదని, అందుకోసం ప్రణాళిక బద్ధమైన కార్యాచరణ తో ముందడుగు వేయాలని అన్నారు.

## వైసీపీ గుండాల పొలిటికల్ టెర్రరిజానికి న్యాయస్థానాలలో బుద్ధి చెప్తాం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 2. (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన లాయర్ చంద్ర ఆంజనేయులు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.లీగల్ సెల్ ఏర్పాటు పై డా.చదలవాడ మాట్లాడుతూ....వైసీపీ గుండాల పొలిటికల్ టెర్రరిజానికి వ్యతిరేకంగా కార్యకర్తలు,నాయకులు ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తే లీగల్ సెల్ సభ్యులు న్యాయస్థానాల ద్వారా న్యాయ పోరాటం చేశారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పొలిటికల్ టెర్రరిజాన్ని పెంచి పోషించిన వైసీపీ గుండాలందరిని పెట్టడానికి ప్రత్యేక జైలు ఏర్పాటుకు చట్టంలో అవకాశం ఉందేమో రాజ్యాంగాన్ని తిరగవేసి చూడాలని టీడీపీ లీగల్ సెల్ సభ్యులను డా.చదలవాడ కోరారు.వైసీపీ గుండాల హత్య రాజకీయాలతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోయిందన్నారు.సమాజంలో అన్ని వర్గాలను సమానంగా చూస్తూ శాంతి భద్రతలతో పాలన సాగించగల చంద్రబాబు వైపు రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని 2024లో జరిగే ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు టీడీపీని బారి మెజార్టీతో గెలిపించబోతున్నారని డా.చదలవాడ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ సభ్యులు చెన్నుపాటి నాగేశ్వరరావు,అలీ బాషా,దాసరి ఉదయ్ శ్రీ,జాగర్లమూడి విజయ,సీతారామాంజనేయులు,చక్రపాణి,కోటి నాగయ్య,కృప,రాజేశ్వరరావు,మీరవాలి తదితరులు పాల్గొన్నారు.బి

## అన్ని రాష్ట్రాల్లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు: పల్నాడు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు జీవీ ఆంజనేయులు



పల్నాడు జిల్లా నరసరావుపేట మార్చి 2. :అన్ని రాష్ట్రాల్లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు తీవ్రంగా విమర్శించారు. బుధవారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని కాల రాస్తూ అతి దుర్మార్గంగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తుందుందన్నారు. దేశం మొత్తం అంబేద్కర్ రాజ్యాంగాన్ని, ఐపీసీ సెక్షన్ లు అమలు చేస్తుంటే, ఈ రాష్ట్రం లో వైసిపి పార్టీ సెక్షన్ లను పోలీసులు అమలు చేస్తున్నారన్నారు. కొంత మంది పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ, బాధిత రహితంగా వ్యవహరిస్తూ ప్రజా స్వామ్యాన్ని మంట గాలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతమైన నరసరావుపేట కి గన్ కల్చర్ వచ్చిందంటే శాంతి భద్రతలు ఎంత దిగజారి పోయాయో అర్థం అవుతుందన్నారు. వైసిపి నేతలు కారంపూడి పోలీస్ స్టేషన్ లోకి వచ్చి మా కార్యకర్త గోరంట్ల నాగేశ్వరరావు పై దాడి చేయటం చూస్తుంటే పల్నాడు లో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బాలాకోటి రెడ్డి ని అతి కిరాతకంగా చంపారని, దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే, వైసిపి ఎంపిపి భర్త హస్తం స్పష్టంగా కనపడుతుందన్నారు. పల్నాడు జిల్లా లో శాంతి భద్రతలు రోజు రోజుకూ క్షీణిస్తున్నాయని, రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని బాధిత రహితంగా వ్యవహరిస్తున్న అధికారులను, అలాగే దాడులకు పాల్పడే వారిని కూడా వదిలి పెట్టే ప్రసక్తితి లేదని హెచ్చరించారు. శావల్యాపురం మండలం లోని గంటావారిపాలెంలో ఎమ్మెల్యే బొల్లా బ్రమ్మనాయుడు తన వర్గీయుల చేత బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వసం చేసి కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారన్నారు. అధికారం ఉంది కదా అని ఎన్టీఆర్ విగ్రహాలను ధ్వసం చేసినప్పటికీ, ప్రజల హృదయాల నుంచి ఎన్టీఆర్ ని తొలగించలేరని, తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. అభివృద్ధి చేయటం చేత గాక, విగ్రహాలను ధ్వసం చేయటం, తొలగించటం, ఇలాంటి దుర్మార్గాలకు ఒడిగట్టడం చాలా నీచమైన పని అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. 24 గంటల్లో పోలీసులు నిందితుల పై కేసు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు పాల్గొన్నారు.

## ఆర్ జె డీ అధికారులు ఆకస్మిక తనిఖీ



గోకవరం ప్రజాపాలన మార్చి 2: గురువారం గోకవరం మండలంలో పలు పాఠశాలలను విద్యాశాఖ ఉన్నత అధికారిణి,రీజినల్ జాయింట్ డైరెక్టర్( ఆర్.జె డి) జి నాగమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ఏ పి ఆర్ ఎస్(వెలుగు)స్కూల్ ను సందర్శించి అక్కడ ఎనిమిదవ తరగతి కి సంబంధించిన విద్యార్థుల కు ఇవ్వబడిన బైజుస్ ట్యాబ్ ల వినియోగాన్ని గురించి అరా తీశారు. మాథ్స్ లో స్క్వేర్స్, ట్రయాంగిల్స్ ఏర్పడువిధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు హిందీ చదవ గలుగుతున్నారా,లేదా పరిశీలించారు.పాఠశాల టాయిలెట్స్ పరిశుభ్రత ను పరిశీలించారు. ఎం డి ఎం నిర్వహణ సక్రమంగా అమలు చేస్తున్నారా,లేదా తనిఖీ చేసి హార్వన్స్ గా ఉన్న విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం నిర్వహించిన స్టాఫ్ మీటింగ్ లో హార్వన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనుపర్చాలని వారికి పేరెంట్స్ దగ్గరలేని లోటు తెలియకుండా కేర్ తీసుకోవాలని సూచించారు.మొత్తంమీద పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తంచేసిరి.అనంతరం జడ్పీ హైస్కూల్ కామరాజుపేటను సందర్శించిరి. 8వ తరగతి విద్యార్థులు బైజుస్ యాప్ వినియోంచిన వారిని అభినందిస్తూ ఇంకా కొంతమంది విద్యార్థులకు అవగాహన లేకపోవడాన్ని ప్రశ్నించిరి.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడాన్ని బట్టి మాస్టర్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడం పై అసంతృప్తి వ్యక్తం చేసిరి.విద్యార్థుల హాజరు శాతం పెరగడానికి టీచర్స్ వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని అదేశించిరి.ఈ సందర్భనలో ఆర్ జె డి తో పాటు రాజమండ్రి డిప్యూటీ ఈవో ఎం తిరుమల దాసు, కొయ్యలగూడెం డిప్యూటీ ఈవో ఎం రామన్నాదొర, గోకవరం విద్యాశాఖ అధికారిణి బి గౌరమ్మ, కోరుకొండ విద్యాశాఖ అధికారి కుశలవదొర పాల్గొన్నారు.

## కామరాజుపేటలో దగ్ధమైన మూడు తాటాకు ఇళ్లు



గోకవరం ప్రజాపాలన మార్చి 2:మండలంలోని కామరాజుపేట గ్రామ శివారులో ఉన్న దుర్గా కాలనీలో గురువారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో చీపురుపల్లి దేవి,అడ్డూరి శ్రీనివాస్, కుంజర్ల సత్తిబాబులకు చెందిన తాటాకు ఇల్లు అగ్ని కి దగ్ధమయ్యాయి.కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ఈ ప్రమాదంలో మూడు తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ అగ్ని ప్రమాదంలో ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలియ వచ్చింది.అగ్ని ప్రమాద బాధితులు చీపురుపల్లి దేవి,అడ్డూరి శ్రీను,కుంజర్ల సత్తిబాబు ముగ్గురు బాధితులు కూడా వ్యవసాయ కూలీలే.ఏ రోజు కూలి పని చేసుకుంటే ఆ రోజే జీవనం గడుస్తుంది. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోవడం వల్ల ప్రమాద బాధితులు పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. నిరాశ్రయులైన బాధితులను తక్షణమే ఆదుకోవాలని, వారికి తగిన ఆర్థిక సహాయం చేయాలని, నూతన ఇల్లు నిర్మించాలని ప్రమాద బాధితులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## క్యాన్సర్ శిబిరంలో 49 మంది క్యాన్సర్ అనుమానితులుగా నిర్ధారణ

గోకవరం ప్రజాపాలన మార్చి 2: మండల కేంద్రమైన గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రాజమండ్రి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ యాజమాన్యంచే స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు డాక్టర్ వనజా కుమారి సమక్షంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ రాజమహేంద్రవరం ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రభ డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అధ్యక్షతన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరము ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయం పరిధిలో గల గ్రామాలలో 30 సంవత్సరాలు దాటిన స్త్రీలు,పురుషులు ఈ శిబిరానికి ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది ద్వారా తరలింపబడి శిబిరంలో ఉచిత ఆరోగ్య సేవలను ఉపయోగించుకోనేలా చేసారు.ఈ కార్యక్రమంలో మండలంలోని గోకవరం కొత్తపల్లి పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ రవిచంద్ర మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది వచ్చిన రోగులందరికీ కౌన్సెలింగ్ మరియు ఆరోగ్య సేవలు అందేలా చూశారు.ఎం పి హెచ్ ఓ వైయస్ రాయుడు, సిహెచ్ఓ మేరీ కృప ఈ కార్యక్రమంలోని వచ్చిన రోగులందరినీ వరుస క్రమంలో పంపి వివిధ సేవలు పొందేలా చూసి,ఈ కార్యక్రమను సద్వినియోగం చేసుకొనుటకు వచ్చిన రోగాలు అందర్నీ సచివాలయంలో గల ఎమ్.ఎల్.హెచ్. పి.ల సహాయంతో సేవలందిలా చూశారు.ఈరోజు జరిగిన కార్యక్రమంలో 416 మందికి ఈ శిబిరంలో కాన్సర్ సంబంధించిన అల్ట్రా సౌండ్,మెమోగ్రాఫీ మరియు తదితర పరీక్షలు నిర్వహించారు.49 మంది క్యాన్సర్ అనుమానితులుగా నిర్ధారించబడ్డారు. ఈకార్యక్రమంలో పరీక్షలు నిమిత్తము వచ్చిన వారికి తామర్ల రాంబాబు మరియు పులపర్తి బుజ్జి ఆధ్వర్యంలో పులిహోర,మంచినీటి పేకెట్లు అందజేశారు.ఈ రోజు కార్యక్రమంలో ప్రొఫెసర్ డా.ఎమ్.లక్ష్మి సూర్యప్రభ,అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్.సూర్యారావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆర్.సురేష్. బాబు,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.దీప్తి జి.యెస్.ఎల్.మెడికల్ కాలేజ్ సిబ్బంది మరియు లెనోర డెంటల్ కాలేజ్ సిబ్బంది,ఇతర వైద్యులు, ఏ.టి.యెన్.శ్రీనివాన్,హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ,శ్రీను,అప్పారావు,నాగేశ్వరరావు ఏ.ఎన్.ఎమ్.లు పాల్గొన్నారు.

## మొగల్తూరులో కొనసాగిన జనంలోకి జనసేన

మొగల్తూరు, మార్చి 2 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనంలోకి జనసేనకార్యక్రమంలో భాగంగా 15 వ రోజు నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం పడమటిపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ఇంటింటికీ తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని ఆయా సమస్యలపై జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. తమ గ్రామంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని నా దగ్గర తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లాటి గోపికృష్ణ, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, దూది బాబు, నిప్పులేటి తారకరామారావు, గజ్జరపు మురళి, ఉప్పులూరి రాంబాబు, లక్కు బాబి, కూనపరెడ్డి రామకృష్ణ, అయితం చిన్ని, దాసరి నాగరాజు, కత్తుల యుగంధర్, అందే కొండ, కొత్తపల్లి కోటేశ్వరరావు, గురుజు తాతాజీ, పులపర్తి రాంబాబు, కొండేటి తాతాజీ, అడబాల సత్యనారాయణ, నల్లి నాగరాజు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్

నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి:భారత మాజీ ఉప ప్రధాని, బడుగుల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రామ్ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శనీయులని ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామ పిఏసిఎస్ అధ్యక్షులు దన్నపనేని వెంకట సత్యనారాయణ (వేణు) అన్నారు. గ్రామంలో నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఇచ్చిన హామీ మేరకు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే విగ్రహం ఏర్పాటు కోసం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దన్నపనేని వేణు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాలకు దిశ నిర్దేశం చేసిన బాబు జగజీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం, అనుసరణీయం అన్నారు. త్వరలోనే విగ్రహ నిర్మాణం పూర్తి చేసుకొని ఎమ్మెల్యే మేక వే వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్న ట్లుగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ముఖ్య నేత దన్నపనేని సత్యనారాయణ (పెద్ద సత్యం బాబు), ఆగిరిపల్లి మండల ఎంపీపీ గోళ్ళ ఇసాక్, దొండపాటి సామ్యూల్, సంఘ పెద్దలు వైయస్సార్సీ పి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నవజీవన్ ఆశ్రమానికి లయన్స్ క్లబ్ చేయూత



తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి: ధిలయన్స్ క్లబ్ అఫ్ సెవెన్ హిల్స్ ఆధ్వర్యంలో తిరుపతి తిరుచానూరు రోడ్డు నందలి నవజీవన్ బ్లైండ్ పూర్ హోమ్ లో ఉండే అనాధ అంధత్వ పిల్లలకు భోజనం, పండ్లు, బిస్కెట్లు, చేకోలెట్ లు పంచిపెట్టారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ప్రతిఒక్కరు సమాజం పట్ల నడుచుకోవాలని సూచించారు. అంతేకాక నవజీవన్ లో అనాధ అంధత్వ పిల్లలకు లయన్స్ క్లబ్ అఫ్ సెవెన్ హిల్స్ ద్వారా చేయూత నందివ్వడం చాల ఆనందంగా ఉ ందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ కార్యదర్శి వి. జగన్నాథం, బెల్లంకొండ సురేష్, బాసికర్ల రఘు, కస్పా పద్మనాభం, పవన్ ,రోహిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా చైతన్యానికి కృషిచేసిన భారతకోకిల సరోజినీనాయుడు

**యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి ఖనిలో ఘనంగ జరిగిన సరోజినీ నాయుడు 74వ వర్ధంతి**



గోదావరిఖని ప్రజాపాలన ప్రతినిధి: : భారత స్వాతంత్ర సమరయోదురాలు , కవయిత్రి, భారతకోకిల సరోజినీనాయుడు గారు మహిళా చైతన్యానికి ఎనలేని కృషి చేసినారు అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి కొనియాడారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన సరోజినినాయుడు 74వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జనగామ తిరుపతి మాట్లడుతు భారతదేశానికి చెందిన గొప్ప రాజకీయవేత్త, దేశభక్తురాలు కవయిత్రి సరోజినీ నాయుడు గారు అని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన పాత్రను పోషించారు అని మహాత్మా గాంధీజీ గారు వారి సేవలకు, కవితలకు గాను సరోజినీ నాయుడుకు నైటింగేల్ ఆఫ్ ఇండియా (భారత కోకిల)అని బిరుదు ఇచ్చారు అని తెలిపారు.సరోజినీ నాయుడు 13 ఫిబ్రవరి 1879వ సంవత్సరంలో హైదరాబాద్ లోని అఘోరేనాథ్ ఛటోపాధ్యాయ మరియు వరద సుందరిదేవి అనే దంపతులకు జన్మించారు అని నాయుడుగారి తల్లి తండ్రులు బాంగ్లాదేశ్ కి చెందిన వారు అని పేర్కొన్నారు.సరోజినీ నాయుడు గారి యొక్క సోదరుడు వీరేంద్రనాథ్ ఛటోపాధ్యాయ కూడా స్వాతంత్ర పోరాటంలో చాలా కృషి చేసారు అని అన్నారు.సరోజినీ నాయుడు గారు కేవలం 25 సంవత్సరాల వయస్సులో ఒక మంచి వక్తగా పేరు సంపాదించారు అని స్వాతంత్రపోరాటం కోసం, మహిళల హక్కుల కోసం తరచుగా మాట్లాడేవారు అని కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవటంలో కూడా సరోజినీ నాయుడు గారు ముందు ఉండేవారు అని అన్నారు. 1911 వ సంవత్సరంలో నాయుడు గారు చేసిన సామజిక సేవకు గాను కైసరేహింద్ మెడల్ సంపాదించారు అని తెలిపారు.సరోజినీ నాయుడు గారు తన సహోద్యోగి అయిన అన్నీ బిసెంట్తో కలిసి జాతి, మత మరియు డబ్బు భేదాలు లేకుండా ఓటు హక్కు అందరికి ఉండాలని పోరాటం చేశారు అని అన్నారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ రెండవ మహిళ ప్రెసిడెంట్గా కూడా ఎన్నుకోబడ్డారు అని ప్రముఖ స్వాతంత్ర పోరాట సమర యోధులైన గాంధీజీ,గోపాల్ కృష్ణ గోఖ్లే, రవీంద్రానాథ్ ఠాగూర్ తో కలిసి పనిచేసారు అని పేర్కొన్నారు.ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో,ఆల్ ఇండియా హోమ్ రూల్ లీగ్ మరియు సహాయ నిరాకరణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు అని తెలిపారు. 1925 వ సంవత్సరంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మొట్ట మొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకోబడ్డారు అని అన్నారు.1927 వ సంవత్సరంలో అఖిల భారత మహిళాసదస్సును సరోజినీనాయుడు గారు ప్రారంభించారు అని అన్నారు.భారతదేశానికి స్వాతంత్రం లభించిన తరవాత ఉత్తరప్రేదేశ్ కు ఎన్నుకోబడ్డ మొట్ట మొదటి మహిళా గవర్నర్ అని తెలిపారు.1949 మార్చి 2న గుండెపోటుతో లక్నోలో తుదిశ్వాస విడిచారు అని వారిని స్మరించుకుంటు విచారం వ్యక్తం చేశారు. సరోజినినాయుడు గారి స్ఫూర్తి, పట్టుదల, దేశభక్తి నేటియువత,మహిళలు కలిగి ఉండాలి అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామతిరుపతి పులుపునిచ్చారు.

# కిడ్నీ వ్యాధి నిర్ధారణ నిమిత్తం ప్రజలకు రక్త పరీక్షలు

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా**



శ్రీకాకుళం జిల్లా న్యూస్: ప్రజాపాలన ప్రతినిధి: ఉ దానం ఏరియాలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శ్రీకాకుళం ఈ శనివారం మార్చి 4వ తారీఖున ఉ ద్దానం ఏరియాలో ఉన్న వజ్రపు కొత్తూరు మండలంలోని గోవిందపురం గ్రామము మరియు అక్కుపల్లి గ్రామము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి కిడ్నీ వ్యాధి నిర్ధారణ నిమిత్తము ప్రజలకు రక్త పరీక్షలు డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీకాకుళము వారి సౌజన్యంతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతాయి అని అధ్యక్షులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు ఉద్దానం ఏరియాలో ప్రజల ఆరోగ్యం పరిరక్షణ నిమిత్తం ఫిబ్రవరి నెల 25వ తారీఖున కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హరిపురం లోను మందస మండలం భట్టిగల్లోరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోంపేట మండలం లోనూ సుమారుగా 648 మందికి రక్ష పరీక్షలు నిర్వహించి సీరం క్రియాటిన్ లెవెల్ను చెక్ చేశారు ఇదేవిధంగా 2022వ సంవత్సరం డిసెంబర్ నెల 31వ తారీఖున కవిటి మండలం బోరివంక గ్రామము కంచిలి మండలం తల తంపర గ్రామము మరియు ఈదుపురం గ్రామంలో కూడా ఆరోగ్య సదస్సు నిర్వహించి సుమారు 1000 మంది ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించారు అందువలన కేవలం గోవిందపురము అక్కుపల్లి గ్రామాలే కాకుండా దాని దగ్గరలో ఉన్న ప్రజలందరూ పెద్ద ఎత్తున ఈ ఆరోగ్య సదస్సుకు పాల్గొని రక్త పరీక్ష లు స్వచ్ఛందంగా చేయించుకొని వారి ఆరోగ్యాలు కాపాడుకోవాలని జిల్లా జడ్జి గారి కోరారు వ్యాధి తీవ్రత పెరగకుండా ముందుగానే రక్త పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని వ్యాప్తి కాకుండా నిరోధించటానికి ఎంతో ఉపయోగపడుతుందని వ్యాధి రాకమునుపే ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తద్వారా వైద్యుని సంప్రదింపులు జరపడం వల్ల కిడ్నీ వ్యాధి తీవ్రతరం అవ్వకుండా ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు ఉద్దానం ఏరియా నుంచి కిడ్నీ వ్యాధిని తరిమికొట్టాలని ఈ ఆరోగ్య సదస్సులో నెఫ్రాలజిస్టు మరియు డాక్టర్లు ఉచితంగా సలహాలు అందిస్తారని వ్యాధి ఒకవేళ నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు కూడా సరఫరా చేస్తారని జిల్లా జడ్జి గారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు

## పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలి



బుచ్చి టౌన్ :ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా అన్ని పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ కోవూరు నియోజవర్గ ఇంచార్జీ దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం పలు ప్రభుత్వ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి పార్టీ తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ రెడ్డి ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వం లో బీటెక్ చదివిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందలేదని అన్నారు. ఈ నాలుగేళ్లలో ఒక్క పరిశ్రమమైన తీసుకుని వచ్చారా అని ప్రశ్నించారు. గత టిడిపి హయంలో లక్ష 75 వేల ప్రభుత్వ ఉద్యోగులను కల్పించారని అన్నారు. ఏపీలో ఉన్న పరిశ్రమలు వైసీపీ ప్రభుత్వం వచ్చాక పక్క రాష్ట్ర కు వెళ్లిపోయాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు జీతల కోసం ఎదురుచూసే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని విమర్శించారు. టిడిపి పార్టీ సంబంధించిన అభ్యర్థి విద్యావంతుడని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కంచర్ల శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం. వి. శేషయ్య, బత్తుల హరికృష్ణ, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి చెముకుల కృష్ణ చైతన్య, కొండయ్య, రామానాయుడు,మహేష్ నాయుడు మైనార్టీ నాయకులు రహమత్ భాష, సర్దార్, సుభాని,సర్దార్,సందని, అక్తర్, మున్నా,కబీర్, మైనుద్దీన్, ముత్తు,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మిన్న



డోన్/నంద్యాల జిల్లా.:ప్రజాపాలన ప్రతినిధి: అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మిన్న అని, ఆకలితో వున్నవారి కడుపు నింపడం అనేది మానవ ధర్మమని స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆలా.మధు అన్నారు. డోన్ పట్టణానికి చెందిన కీర్తిశేషులు కొప్పురపు వెంకటరమణప్ప జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొప్పురపు కృష్ణమూర్తి(యాంకర్ కిట్టు) సహకారంతో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్ఫూర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి గర్భిణీలకు, వైద్యం కోసం వచ్చిన పల్లె ప్రజలకు ఆహారాన్ని అందించి వారి ఆకలి తీర్చారు. తండ్రి జ్ఞాపకార్థం ఎంతోమంది ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన యాంకర్ కిట్టుకి స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాము, చంద్ర, యోగ, జగదీష్, వసంత్, కొచెర్వు వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలో చేరిన వైకాపా సీనియర్ నాయకుడు వావిల్ల రవణయ్య




విడవలూరు: ప్రజాపాలన ప్రతినిధి: విడవలూరు మండలం రామచంద్రా పురం పంచాయితీ వెంకటనారాయణపురం గ్రామ వైకాపా సీనియర్ నాయకులు మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వావిళ్ళ రావణయ్యని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మరియు కోవూరు నియోజక వర్గ టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వావిల్ల రవనయ్య మాట్లాడుతూ ఈరోజు లాంఛనంగా పార్టీలో చేరి త్వరలో తన సహచరులు అందరితో కలిసి పూర్తిస్థాయిలో పార్టీలో చేరి పోలంరెడ్డి దినేష్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పార్లమెంట్ మత్స్యకార ఉ పాధ్యక్షుడు ఆవుల రవీంద్రా,నియోజకవర్గ మత్స్యకార అధ్యక్షుడు ఆవుల రవిచంద్ర, , మండల పార్టీ కార్యదర్శి ఆవుల రామచంద్రయ్య, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నిబాబు,జిల్లా అధికార ప్రతినిధి చేముకుల కృష్ణ చైతన్య,జిల్లా రైతు అధికార ప్రతినిధి మాతూరు శ్రీనివాసులు రెడ్డి,పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షుడు చిమటా వెంకటేశ్వర్లుమండల పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్,పార్లమెంట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇమాం భాషా,మండల పార్టీ అధ్యక్షుడు చెముకుల శ్రీనివాసులు,నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి అత్తిరాల సుమంత్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీలీలకు కోటిన్నర తక్కువే..



రవితేజ 16 కోట్లకు పైగా..శ్రీలీలకు జస్ట్ 50 లక్షలు. పవన్ కళ్యాణ్ 80 కోట్లు శ్రీలీల జస్ట్ కోటి నుంచి కోటిన్నర. సరైన హీరోయిన్ పక్కన లేకుండా హిట్ కొట్ట గల దమ్ము మన హీరోలకు లేదు గాక లేదు. ఎంచుకుని మరీ హీరోయిన్లను తెచ్చుకోవాలి. కానీ వాళ్ల రెమ్యూనిరేషన్ మాత్రం హీరోల రెమ్యూనిరేషన్ లో పది శాతం కూడా వుండదు. తమిళనాట నయన తార, త్రిష లాంటి వాళ్లు మాత్రం డిమాండ్ చేసి మరీ అయిదు కోట్లకు ఆ పైగా తీసుకోగలుగుతున్నారు. మన దగ్గర సమంత మాత్రమే మంచి పారితోషికం అందుకోగలుగుతోంది .ఇప్పుడు తెలుగులో శ్రీలీల టాప్ హీరోయిన్. చేతిలో పది సినిమాల వరకు వున్నాయి. అయినా రెమ్యూనిరేషన్ కోటిన్నర దాటలేదు. కోటిన్నర చెబుతుంటే అమ్మో అంటున్నారు నిర్మాతలు. పైగా ఈమె నే కావాలని హీరోలు అడుగుతున్నారు. ఈమె వుంటే సినిమాకు ఓపెనింగ్, రన్ బాగుంటుందని నమ్ముతున్నారు. కానీ అదే టైమ్ లో అంత రెమ్యూనిరేషన్ నా అంటున్నారు. ఇవన్నీ ఇలా వుంచితే అసలు ఇన్ని పెద్ద సినిమాలు ఒప్పుకుని, శ్రీలీల ఎలా డేట్ లు అడ్జస్ట్ చేస్తుందా అనే అనుమానాలు కూడ వినిపిస్తున్నాయి. శ్రీలీల నెలలో ఒక్క రోజు కూడా గ్యాప్ లేకుండా నటించేస్తే తప్ప ఈ సినిమాలు అన్నీ పక్కాగా పూర్తి చేయడం సాధ్యం కాదు. మరీ మెషీన్ లా వర్క్ చేయించేస్తే ఎంత గొప్ప హీరోయిన్ అయినా హెల్త్ డౌన్ అవుతుందేమో అన్న కామెంట్లు కూడా ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.

## టాక్.."జవాన్" లో ఐకాన్ స్టార్ పై లేటెస్ట్ క్లారిటీ.!




ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ తో భారీ పాన్ ఇండియా సినిమా "పుష్ప 2" చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా మరో పక్క ఓ సెన్సేషనల్ రూమర్ అయితే బన్నీ పై బయటకి వచ్చింది. రీసెంట్ గానే బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ "పఠాన్" సినిమాతో భారీ కం బ్యాక్ ని అందుకోగా ఇంకా నెక్స్ట్ "జవాన్" పై మరింత హైప్ స్టార్ట్ అయ్యింది. అయితే ఈ సినిమాలో అల్లు అర్జున్ అదిరిపోయే క్యామియో చేస్తున్నాడని పలు రూమర్స్ ఆ మధ్య వచ్చాయి. దర్శకుడు అట్లీ అయితే ఐకాన్ స్టార్ ని అప్రోచ్ కాగా బన్నీ ఓకే కూడా చేసాడని వార్తలొచ్చాయి. కాని ఇప్పుడు అయితే దీనిపై ఓ క్లారిటీ తెలుస్తుంది. అల్లు అర్జున్ అయితే ఈ సినిమాలో పార్ట్ కాలేదని తనకి డేట్స్ అడ్జస్ట్ కాకపోవడం మూలాన బన్నీ ఈ మాసివ్ ప్రాజెక్ట్ లో భాగం కాలేదని ఇప్పుడు క్లారిటీ వినిపిస్తుంది. దీనితో అయితే ఆల్ మోస్ట్ బన్నీ లేనట్టే అనుకోవాలి.

## తన ఆల్ టైం ఫేవరెట్ సినిమాల లిస్ట్ చెప్పిన గ్లోబల్ స్టార్ చరణ్.!



టాలీవుడ్ ప్రైడ్ చిత్రం "రౌద్రం రణం రుధిరం" తో హీరో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ గ్లోబల్ స్టార్ గా ఎదిగాడు. ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో అదరగొడ్తున్న చరణ్ నెక్స్ట్ అయితే ఆస్కార్ ఈవెంట్ కోసం సిద్ధం అవుతున్నాడు. మరి కొన్ని రోజుల్లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా వెళ్లనుండగా ఈ గ్యాప్ లో అయితే చరణ్ అక్కడి మీడియా వారితో ముచ్చటిస్తున్నాడు. మరి ఈ మీడియాలో అయితే చరణ్ తన ఆల్ టైం ఫేవరెట్ సినిమాల లిస్ట్ ని తెలియజేసాడు. హాలీవుడ్ నుంచి అయితే గ్లాడియేటర్, ది నోట్ ఇన్ గ్లోరియస్ బాస్టర్డ్స్ అలాగే జేమ్స్ కెమరూన్ టెర్మినేటర్ 2 సినిమాలు బాగా ఇష్టం అని వాటిలో టెర్మినేటర్ 2 చాలా ఎక్కువ సార్లు చూశానని తెలిపాడు. ఇక ఇండియన్ సినిమా లో అయితే దాన వీర శూర కర్ణ, తన రంగస్థలం, మిస్టర్ ఇండియా, రాజమౌళి బాహుబలి సినిమాలు బాగా ఇష్టం అని అయితే చరణ్ తన ఆల్ టైం ఫేవరెట్ సినిమాల లిస్ట్ ని ఇంటర్నేషనల్ మీడియాలో తెలిపాడు. దీనితో ఈ కామెంట్స్ మంచి వైరల్ గా మారాయి.

## మాస్ "సలార్".. రిలీజ్ కి ముందే సెన్సేషన్.!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సాలిడ్ చిత్రాల్లో సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ "సలార్" కూడా ఒకటి. మరి సినిమా అయితే అనౌన్స్ చేసినప్పుడే భారీ హైప్ ని నెలకొల్పగా ఈ సినిమా వస్తున్న ఏ చిన్న అప్డేట్ అయినా కూడా సెన్సేషన్ గా మారుతుంది. మరి ఇదిలా ఉండగా ఇంకా రిలీజ్ కాకముందే ఈ సినిమా మూవీ లవర్స్ లో అదరగొడుతుంది. గతంలో సినిమా రిలీజ్ కి చాలా టైం ఉండగానే కేజీఎఫ్ 2 బుక్ మై షో లో లక్ష కి పైగా ఇంట్రెస్ట్స్ ని సంపాదించుకుందో ఇప్పుడు అదే విధంగా సలార్ పై కూడా లక్షకి పైగా ఆడియెన్స్ ఇంట్రెస్ట్ చూపించారు. దీనితో అయితే ఈ కోసం ఆడియెన్స్ ఏ రేంజ్ లో ఎదురు చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ భారీ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తుండగా ఆమె పార్ట్ ఈ మధ్యనే కంప్లీట్ చేసుకుంది. అలాగే వరల్డ్ వైడ్ ఈ సినిమా ఈ సెప్టెంబర్ 28న రిలీజ్ కి సిద్ధం అవుతుంది.

## విజయ్ "లియో" కి భారీ డీల్స్ కానీ..!




ఇళయ దళపతి విజయ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా "వారిసు" తో తన కెరీర్ లో మరో పెద్ద హిట్ ని అయితే తన ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే. ఇక దీనికి కంప్లీట్ డిఫరెంట్ గా ఉన్నటువంటి మరొక చిత్రం "లియో" ని అయితే అనౌన్స్ చేసి దానిపై ఎనలేని హైప్ ని సెట్ చేసుకున్నాడు. అయితే ఈ సినిమాని దర్శకుడు లోకేష్ కానగరాజ్ తెరకెక్కిస్తుండగా ప్రస్తుతం షూటింగ్ అయితే కాశ్మీర్ లో జరుగుతుంది. మరి ఇదిలా ఉండగా ఈ సినిమాకి ఆల్రెడీ 400 కోట్ల రికార్డు బిజినెస్ జరిగిందని కోలీవుడ్ వర్గాలు చెప్తున్నాయి. అయితే ఈ సినిమాకి ఓవర్సీస్ లో కూడా భారీ ఆఫర్స్ తో డీల్స్ వస్తున్నాయట. కానీ మేకర్స్ అయితే ఇప్పుడప్పుడే వీటిని ఫైనల్ చేయాలి అనుకోవట్లేదట. సినిమా కంప్లీట్ అయ్యి రిలీజ్ టైం లో ఈ డీల్స్ ని ఫైనల్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. దీనితో ఈ మాసివ్ ఆఫర్స్ అప్పటికి మరింత ఎక్కువ అవుతాయని చెప్పొచ్చు.

## సస్పెన్స్ కాన్సెప్టు ను కమర్షియల్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నాము: డైరెక్టర్ సాయి శివన్



వైష్ణవి శ్రీ క్రియేషన్స్ పతాకం పై విన్ను మద్దిపాటి, స్మిరితరాణిబోర, కాలికేయ ప్రభాకర్, కాశీ విశ్వనాథ్, డా.భద్రం, సోనియా నటీనటులుగా సాయిశివన్ జంపాన దర్శకత్వంలో ఎన్. వైష్ణవి శ్రీ నిర్మిస్తున్న కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్ గ్రంథాలయం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని మార్చి 3 న గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా చిత్ర ప్రి రిలీజ్ ఈవెంట్ ను గ్రాండ్ గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వచ్చిన నిర్మాత బెక్కం వేణుగోపాల్, బిగ్ బాస్ ఫేమ్ వినయన, బి. వి. యస్ రవి, ఓబుళ సుబ్బారెడ్డి, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, డి. యస్. రావ్ తదితరులతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. బి. వి .యస్ రవి, బెక్కం వేణుగోపాల్ చేతుల మీదుగా గ్రంథాలయం బిగ్ టికెట్ లాంచ్ చేయడం జరిగింది. గ్రంథాలయం ప్రమోషన్ లో భాగంగా రెండు తెలుగు రాష్టాలలో ఒక క్యాంపైన్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రంథాలయం టీం ఇచ్చిన క్లూ ను గెస్ చేసిన వారిలో కొందరిని సెలెక్ట్ చేసి వారిలోని 10 మందికి సిల్వర్ కీ చైన్, విన్నర్ అయిన వారికి 1 గోల్డ్ కీ చైన్ ఇవ్వడం జరుగుతుంది. అలా విన్ అయిన గణేష్ అనే వ్యక్తి కి లక్ష రూపాయల గోల్డ్ కీ చైన్ ఇస్తామని చిత్ర నిర్మాత అనౌన్స్ చేయడం జరిగింది. విన్నర్ అయిన గణేష్ మాట్లాడుతూ, "ఈ క్యాంపెయిన్ పార్టీసీపేట్ చేసి గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. మార్చి 3 న వస్తున్న ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, "డైరెక్టర్ ఎంతో తపన పడి తీసిన ఈ సినిమాలో అందరూ యంగ్ టీం ను సెలెక్ట్ చేసుకొని చాలా బాగా తీశాడు. నిర్మాత చేసిన మొదటి ప్రయత్నం సక్సెస్ కావాలి. హీరో శేఖరం గారి అబ్బాయి ద్వారా నటుడుగా ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమా ట్రైలర్, టీజర్, పాటలు బాగున్నాయి. మార్చి 3 న వస్తున్న ఈ సినిమా మాస్ హిట్ అయ్యి దర్శక, నిర్మాతలకు మంచి పేరు రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు.

## 50 రోజుల "వీరసింహా రెడ్డి"..డైరెక్టర్ ఎమోషనల్ పోస్ట్.!



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా హనీ రోజ్ మరియు శృతి హాసన్ లు హీరోయిన్స్ గా దర్శకుడు గోపిచంద్ మలినేని తెరకెక్కించిన లేటెస్ట్ సూపర్ హిట్ చిత్రం "వీరసింహా రెడ్డి". బాలయ్య నుంచి అఖండ లాంటి మాసివ్ హిట్ తర్వాత ఆ రేంజ్ కి ఏమాత్రం తగ్గకుండా మాస్ అండ్ నందమూరి అభిమాన జనంకి ఈ చిత్రం మంచి ట్రీట్ ఇచ్చింది. అయితే ఈ సీనేంక్ ఈరోజు తో 50 రోజుల సక్సెస్ ఫుల్ రన్ ని థియేటర్స్ లో కంప్లీట్ చేసుకుంది. దీనితో దర్శకుడు ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ ని పెట్టి తన అనుభవం ని వ్యక్త పరిచారు. "ఒక మర్చిపోలేని అనుభూతి లెక్కలేనన్ని జ్ఞాపకాలను మీరు అందించారు, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ గారితో ఒకవీర మాస్ బ్లాక్ బస్టర్ ని అందుకోవడం అనేది నాకు ఒక కల లాంటిది" అని బాలయ్యకి ధన్యవాదాలు తెలియజేస్తూ తన ఉత్సుకత ను గోపి వ్యక్తం చేశారు. దీనితో బాలయ్య కి ఈ రేంజ్ హిట్ ఇచ్చిన గోపిచంద్ కి మరోసారి నందమూరి అభిమానులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com